సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
మంగళవారం • 9 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 164 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

హరినామమే కడు ఆనందమయం



సింహాద్రి అప్పన్న 32 రోజుల చందన మాలల విరమణ సందర్భంగా సోమవారం అప్పన్న భక్తుల స్వామివారికి విశేష పూజలు జరిపారు. - వార్త 3వ పేజీలో



బ్యాంకులే.. మీ ఊరికొస్తున్నాయ్

గ్రామాల్లో అవుట్ లెట్‌లు

- ఆర్‌బీఐ ఆదేశాల అమలుకు చర్యలు
- జిల్లాలో 15 చోట్ల ఏర్పాటు
- రూ. 10 వేల వరకు లావాదేవీలు జరుపుకొనే అవకాశం

న్యూస్‌లీడర్ @ శ్రీకాకుళం

ఇప్పటి దాకా చిన్న చిన్న గ్రామాల ప్రజలు బ్యాంకింగ్ సేవల కోసం మండల కేంద్రానికో లేక సమీపంలోని పట్టణాలకో వెళ్లాల్సిన పరిస్థితి. కానీ ఇప్పుడు ఆ బ్యాంకు శాఖలే చిన్న చిన్న గ్రామాలకు వెళ్లి సేవలందించనున్నాయి. జిల్లాలో 5వేల జనాభా దాటిన గ్రామాల్లో బ్యాంకింగ్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేసేందుకు పలు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు సన్నద్ధమవుతున్నాయి. 5 వేల జనాభా దాటిన గ్రామంలో బ్యాంకు బ్రాంచిని ఏర్పాటు చేయాలని రిజర్వ్ బ్యాంకు అన్ని యాజమాన్యాలకు 2014లో



దిశానిర్దేశం చేసింది. జిల్లాలో అప్పట్లో 15 గ్రామాలను బ్యాంకు ఏర్పాటుకు ఎంపిక చేశారు. స్థాయిని బట్టి ఆయా గ్రామాల్లో బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు కేటాయింపులు జరిపారు. బ్యాంకు శాఖలను ప్రారంభించే ముందు ఆయా యాజమాన్యాలు సర్వే చేయించాయి. గ్రామస్థాయిలో ఇద్దరు ముగ్గురు ఉద్యోగులతో శాఖలను ప్రారంభించినా.. అందుకు తగ్గ లావాదేవీలు జరగవని గుర్తించాయి. ఇదే విషయాన్ని ఆర్‌బీఐకు నివేదించాయి. ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించి వారికిచ్చే వడ్డీకి మరో రెండుమూడు శాతం ఎక్కువగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు రుణాన్ని మిగతా 2లో ▶

దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ రంగ సంస్థలే కీలకం

విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు




విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ రంగ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు తెలిపారు. హెచ్‌పీసీఎల్ సహకారంతో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పరిశ్రమల్లో స్వతంత్ర్య డైరెక్టర్లగా విధులు నిర్వహిస్తున్న మిగతా 2లో ▶

బాబుకు ఐఏఎస్‌ల జాబు

కలెక్టర్ల లేఖతో దిమ్మతిరిగిన చంద్రబాబు

అమరావతి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ కలెక్టర్ల సంఘం రాసిన లేఖ ప్రస్తుతం సంచలనం రేపుతోంది. తాను చేస్తున్న అభివృద్ధి పనులకి కలెక్టర్లు సహకరించటం లేదని, అవసరమైతే వాళ్లకి వ్యతిరేకంగా దీక్ష చేస్తానని బెదిరించిన చంద్రబాబు వ్యాఖ్య లపై కలెక్టర్ల సంఘం కూడా అంతే ఘాటుగా స్పదించింది. పైగా ఆ లేఖలో " చంద్రబాబు చేస్తున్న అవినీతిలో తాము భాగస్వాములం కాలేము" అనే లైను సీఎం దిమ్మతిరిగేలా చేస్తోంది. ఐఏఎస్‌లు అంటే టీడీపీ కార్యకర్తలు, నాయకులు కాదని కూడా ఆ ఉత్తరంలో ఉంది. కనీసం పనులు కూడా చేయకుండా మీ పార్టీ కార్యకర్తలు దౌర్జన్యంగా బిల్లులు తీసుకొంటున్నారని ముఖ్యమంత్రికి వ్రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు . అంతేకాదు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 992 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 836 కోట్లు, మొత్తం 1830 కోట్లకి కేవలం మిగతా 2లో ▶



ఎంసెట్‌కు గంట మోగింది

ఏప్రిల్ 22 నుంచి 26 వరకు పరీక్షలు

తాడేపల్లిగూడెం: ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వ ృత్తి విద్యా కోర్సుల ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు. ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్ష ఏప్రిల్ 22 నుంచి 25 వరకు, ఎంసెట్ మెడిసిన్ పరీక్ష ఏప్రిల్ 26న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐసెట్ మే 2న, ఈ సెట్ మే 3న, పీఈ సెట్ మే 4న నిర్వహించనున్నారు. ఎంసెట్ ఇంజినీరింగ్‌ను కాకినాడ జేఎన్‌టీయూ, ఐసెట్‌ను ఎస్వీ యూనివర్శిటీ, ఈసెట్‌ను జేఎన్‌టీయూ అనంతపురం, పీఈ సెట్‌ను ఏఎన్‌యూ నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. అన్ని పరీక్షలు ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని, ఫలితాలను వారంలోపే విడుదల చేస్తామని స్పష్టం చేశారు.

ఎగ్గొట్టిన ఖాతాలు 1463

కొన్ని అకౌంట్లలో అంతకు మించే • కేంద్ర ప్రభుత్వ నివేదిక



ముంబయి : జాతీయ ప్రభుత్వ బ్యాంకుల్లోని దాదాపు 1463 ఖాతాలు ఒక్కొక్కటి రూ.వంద కోట్లు లేదా అంతకు మించిన మొత్తాన్ని బ్యాంకులకు ఎగవేశాయి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నివేదికను విడుదల మిగతా 2లో ▶

యాషెస్ ఆస్ట్రేలియా సొంతం




4/0తో సిరీస్ కైవశం

సిడ్నీ: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆసీస్ చివరి టెస్టులోనూ విజయం సాధించింది. తద్వార ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ను 4-0తో గెలుపొందింది. ఓవర్ నైట్ స్కోరు 94/4తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. ఆసీస్ బౌలర్ల ధాటికి 180 పరుగులకే ఆలౌటై, ఇన్నింగ్స్ 123 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. మొదట ఆసీస్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ ఖవాజా, మార్ష్ సోదరులు సెంచరీలతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ మిగతా 2లో ▶

గాంధీ హత్యలో మూడో వ్యక్తి లేడు

ఢిల్లీ : జాతిపిత మహాత్మాగాంధీ హత్య కేసును తిరిగి దర్యాప్తు చేయాల్సిన అవసరం లేదని ఈ కేసుపై అమికస్ క్యూరీ (న్యాయసహాకుడు)గా ఉన్న సీనియర్ న్యాయవాది అమరేందర్ శరణ్ తెలిపారు. ఈ మేరకు తన అభిప్రాయాన్ని నివేదిక రూపంలో సుప్రీంకోర్టుకు సమర్పించారు. నివేదికను మిగతా 2లో ▶



జగమేమాయ!



హెచ్‌బీఎల్ తప్పించుకుంటోందా ?

గిరిజన మూగ బాలిక అత్యాచారంపై నోరుమెదపని యాజమాన్యం

సీసీ టీవీ ఫుటేజిలు చెబుతున్నదేమిటి

విశాఖక్రైం,న్యూస్‌లీడర్:

విశాఖ స్పెషల్ ఎకనమికల్ జోన్ (వీఎస్‌ఈజెడ్) లోని హెచ్‌బీఎల్ సంస్థలో పని చేసే ఒక గిరిజన మూగ బాలికపై అత్యాచారం జరగగా ఆ విషయంలో సంస్థ యాజమాన్యం ఇంత వరకు నోరు మెదపడం లేదు. ఈ కేసును నుంచి ఎలాగైనా తప్పించుకునేందుకు ఆ కంపెనీ యాజమాన్యం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. గిరిజన బాలికపై అత్యాచారాన్ని లీడర్ పత్రిక వెలుగులోనికి తీసుకొచ్చాక పోలీసుల్లో కదలిక వచ్చింది. సీపీ యోగానంద్ ఆదేశాల మేరకు దువ్వాడ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. అనంతరం ఘటనకు బాధ్యులుగా చూపుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన డ్రైవర్ సిహెచ్ విశ్వనాథం, బస్సు యజమాని అప్పలరాజు, సెక్యూరిటీ అధికారి సూర్యప్రకా



శరావును మాత్రమే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. కానీ అత్యాచారాన్ని రూపు మాపేందుకు నడిచిన సెటిల్‌మెంట్ సమావేశం మొత్తం హెచ్‌బీఎల్ కంపెనీ పరిపాలనా విభాగంలోనే జరిగింది. సెక్యూరిటీ అధికారి సూర్యప్రకాశరావు మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్
2
విశాఖపట్నం | మంగళవారం 9-1-2018

దేశ ఆర్థికాభివృద్ధిలో.. ప్రభుత్వ రంగ సంస్థలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

వారికి పనితీరు మెరుగుపై నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎంపీ హరిబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొత్తం 244 ప్రభుత్వ రంగ సంస్థలు గత యేడాది లక్ష 15 వేల కోట్ల రూపాయల లాభాలను గడించాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న పరిశ్రమల అభివృద్ధిలో ఇండిపెండెంట్ డైరెక్టర్లది కీలక పాత్ర అని తెలిపారు. ఈ పనితీరు మరింత మెరుగు పర్చుకునేందుకు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించడం జరిగిందన్నారు. ఇతర దేశాల్లో లెహమాన్ బ్రదర్స్, మన దేశంలో సత్యం కంప్యూటర్ సమస్య నెలకొన్న నేపథ్యంలో స్వతంత్ర డైరెక్టర్ల పాత్రపై చర్చ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో స్వతంత్ర డైరెక్టర్ల పనితీరు మెరుగుకు వర్క్‌షాపు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. దీనికి వేదికగా విశాఖను ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ అడిషనల్ కార్యదర్శి డాక్టర్ మధుకర్ గుప్త మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 30 సంస్థలకు చెందిన 36 మంది ఇండిపెండెంట్ డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ ఈడీ ప్రసాద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

డీసీఐ ప్రైవేటీకరణపై కేంద్రానిదే తుది నిర్ణయం...

డీసీఐ ప్రైవేటీకరణపై కేంద్రానిదే తుది నిర్ణయ మని ఈ సందర్భంగా ఎంపీ హరిబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ వ్యాపారంలో ఉండాలి, దేనిలో ఉండకూడదు నిర్ణయం తీసుకునేది కేంద్ర ప్రభుత్వమేనని తెలిపారు. ప్రభుత్వ ప్రమేయంతో నిర్వహించాల్సిన అవసరం లేని రంగాలను తొలగించి ఆ నిర్ణయం కేంద్రానిదేనని చెప్పారు. డీసీఐ లాభాల్లో ఉందని చెబుతున్నారు..కానీ గత యేడాది వార్షిక ఆదాయం ఒకసారి చూడాలని చెప్పారు. వార్షికాదాయంలో పెరుగుదల వుంటే తప్పకుండా ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని, లాభాల్లో ఉండటం వల్ల ఒక్కటే పరిస్థితుల్లోను కేంద్రం ప్రైవేటీకరించబోదని తెలిపారు. ప్రత్యేక హోదా చర్చల్లోనే లేదని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం అందజేస్తోందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

బాబుకు ఐఏఎస్‌ల జాబు

(మొదటి పేజీ తరువాయి)

1200 కోట్ల రూపాయల పనులు చేసినట్లు చూపెట్టి మిగతా 600 కోట్లు తెలుగుదేశం కార్య కర్తలు దోచుకున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. 1200 కోట్లకి కూడా కేవలం లెక్కలు మాత్రమే చెప్పున్నారని, వాస్తవానికి పనులు ఎక్కడా జరగలేదని ఆరోపించారు. స్వయంగా మంత్రులే ఒత్తిడి చేసి సంతకాలు చేయించు కొని బిల్లులు మార్చుకొంటున్నారని మీకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, మీ నాయకులపై చర్యలు తీసుకోకుండా మాపై నిందలు వేయటం భావ్యం కాదని, ఒకవేళ ఇష్టం లేకపోతే మమ్మల్ని బదిలీ చేయాలని ఐఏఎస్‌ల సంఘం ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేసింది.

బ్యాంకులే మీ ఊరికొస్తున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

వ్వడం బ్యాంకుల విధి కాగా లావాదేవీలు జరగనప్పుడు రుణాలు ఇవ్వడం కూడా సాధ్యపడదని ఆర్‌బీఐ దృష్టికి పలు బ్యాంకులు తీసుకెళ్లాయి. బ్యాంకు శాఖ బదులుగా బ్యాంకింగ్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తామని బ్యాంకులు ఆర్‌బీఐకు స్పష్టం చేశాయి.

ఎలా నిర్వహిస్తారంటే..

ఓ బ్యాంకు ప్రతినిధిని గ్రామంలో నియమిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఒక ప్రదేశంలో ఉండి.. లావాదేవీలు నిర్వహిస్తారు. ఖాతాదారుడు ఈ ప్రతినిధి ద్వారా రూ.10వేల వరకు లావాదేవీలు జరుపుకొనే వీలు కల్పిస్తామని ఆర్‌బీఐకి వివరించారు. దీనికి ఆర్‌బీఐ సమ్మతించించింది. ఎప్పటిలోగా వీటిని ఏర్పాటు చేస్తారో తెలియజేయాలని బ్యాంకు యాజమాన్యాలను కోరింది. మార్చి 31వ తేదీలోగా వీటిని ఏర్పాటుచేస్తామని తెలిపాయి. దీనికి ఆర్‌బీఐ సమ్మతించడంతో అవుట్‌లెట్లు ఏర్పాటు చేసే పనిలో బ్యాంకు యాజమాన్యాలు ఉన్నాయి. ప్రస్తుతం స్థలాలను గుర్తించే పనిలో పడ్డాయి.

తొలి అవుట్‌లెట్ రాజాపురంలో..

కవిటి మండలం రాజాపురం ఆంధ్రాబ్యాంకు శాఖ ఈ నెల 31వ తేదీలోగా బ్యాంకు పరిధిలోని బైరి గ్రామంలో బ్యాంకింగ్ అవుట్‌లెట్లను తొలిసారిగా ప్రారంభించనుంది. మార్చి 31వ తేదీ లోగా మిగిలిన అన్ని బ్యాంకులు కూడా ఎంపిక చేసిన 15 గ్రామాల్లో అవుట్ లెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇది పూర్తయితే గ్రామ స్థాయిలోనే బ్యాంకింగ్ అందుబాటులోకి రానున్నాయి.

మార్చి 31లోగా అవుట్ లెట్ల ఏర్పాటు..

జిల్లాలో ఎంపిక చేసిన 15 గ్రామాల్లో మార్చి 31లోగా బ్యాంకింగ్ అవుట్ లెట్లను ఏర్పాటు చేస్తారు. జిల్లాలో 30 బ్యాంకులకు సంబంధించి 300 శాఖలు లావాదేవీలు జరుపుతున్నాయి. అవుట్‌లెట్లు వినియోగంలోకి వస్తే 315 అవుతాయి. వ్యాపారం బాగా ఉన్న ప్రాంతాల్లో మరిన్ని బ్యాంకు శాఖలను యాజమాన్యాలు ఏర్పాటు చేయబోతున్నాయి. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించడమే ధ్యేయంగా బ్యాంకులు పనిచేస్తున్నాయి.

ఎగ్గొట్టిన ఖాతాలు 1463

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఒక్క స్టేట్ బ్యాంకులోనే ఇలాంటి ఖాతాలు 265 ఉన్నాయి . మిగిలిన జాతీయ బ్యాంకులను చూస్తే పంజాబ్ నేషనల్ బ్యాంకులో 143 నిరర్థక ఆస్తుల ఖాతాల(ఎన్‌పీఏ)తో అగ్రభాగన నిలిచింది. వీటి మొత్తం మొత్తం రూ.45,973 కోట్లుగా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో కెనరా బ్యాంకు నిలిచింది. యూనియన్ బ్యాంకు 72 ఖాతాలు, ఓరియంటల్ బ్యాంకు 68, యుసిఒ బ్యాంకు 62 ఇలాంటి శతాధిక కోట్ల రుణ ఎగవేత ఖాతాలున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక పేర్కొంది. మొత్తం నిరర్థక ఆస్తుల విలువ 7.4 లక్షల కోట్లు గా తేలింది.

యాషెస్ సిరీస్ ఆస్ట్రేలియాదే..

(మొదటి పేజీ తరువాయి)

303 పరుగుల భారీ ఆధిక్యాన్ని కూడగట్టుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను తక్కువ పరుగులకే పరిమితం చేసిన ఆసీస్ బౌలర్లు.. రెండో ఇన్నింగ్స్‌లోనూ సత్తా చాటారు. ఫలితంగా యాషెస్ ఐదో, చివరి టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్‌పై భారీ విజయం సాధించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఎనిమిది వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్‌లో 687 పరుగులు చేసిన స్టీవ్ స్మిత్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యారు.

ఉక్కునిర్వాసితులకు న్యాయంకావాలి

విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం ప్రతినిధుల డిమాండ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ ఉక్కు నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలని విశాక ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం అధ్యక్షుడు బి.అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మీడియాతో మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితులకు స్టీల్‌ప్లాంట్ జూనియర్ ట్రైనీ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించవద్దన్నారు. పాత పద్ధతిలో రాత పరీక్ష ద్వారా నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో స్టీల్‌ప్లాంట్‌లో రెండు సంవత్సరాలు శిక్షణ ఇచ్చి పరీక్ష లేకుండా నేరుగా ఉద్యోగ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్ కార్డు వున్న ప్రతి నిర్వాసితునికి శాశ్వత ఉద్యోగం కల్పించాలన్నారు. లేని పక్షంలో 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని లేదా నిర్వాసితుల దగ్గర తీసుకున్న ఖాళీగా మిగిలిన భూమిని తిరిగి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి డి.అప్పలరాజు, ప్రతినిధులు కరణం జగదీష్, రామిరెడ్డి, బి.గోవింద్, పి.శ్రీను, వెంకటలక్ష్మి, నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రార్థన కోసం పడిగాపులు

చర్చిలో ఆంక్షలపై కలెక్టర్‌కు క్రైస్తవుల వినతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తమకి చెందిన చర్చిలో తాము ప్రార్థనలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని గాజువాక యునైటెడ్ బాప్టిస్టు చర్చి సంఘ సభ్యులు, పాలకులు అధికారులను కోరారు. తమకి తగిన న్యాయం చేకూర్చాలని కోరుతూ యునైటెడ్ బాప్టిస్టు చర్చికి చెందిన సంఘ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 38 సంవత్సరాల క్రితం గాజువాక బీసీ రోడ్డులో చర్చిని నిర్మించి ప్రార్థనలు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే ఐదు సంవత్సరాల క్రితం తమ చర్చిలోకి వచ్చిన టీడీపీ నాయకులు పుచ్చా విజయ్‌కుమార్ తానే ఆ చర్చికి అధ్యక్షుడినని చెప్పుకుంటూ తమని హింసిస్తున్నాడని ఆరోపించారు. తమని ప్రార్థనలు చేయనివ్వకుండా ఆటంకం కలిగిస్తున్నాడని ఆరోపించారు. అసలు పుచ్చా విజయ్‌కుమార్ సంఘ సభ్యులతో ఎన్నుకోబడలేదని, పైగా అతను క్రిస్టియనే కాదని తెలిపారు. అసలు క్రైస్తవుడే కాని వ్యక్తి తమపై అజమాయిషీ చెలాయిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చర్చి తాళాలు తన వద్ద వుంచుకుంటూ తమని ప్రార్థనలు చేయనివ్వట్లేదన్నారు. దీనిపై ఆయనపై ఫిర్యాదు చేయగా కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. కోర్టు తీర్పు వెలువడే వరకు తమని చర్చిలో ప్రార్థనలు జరుపుకునేందుకు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చిలో కమ్యూనిటీ సెంటర్ కూడా ఉందని, ఇరువర్గాలు రెండు దగ్గర్ల ప్రార్థనలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు కె.ఫ్లోరా రెవరెండ్ దానియేల్, కార్యదర్శి శాంతమ్మ, కోశాధికారి సులోచన, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గాంధీ హత్యలో మూడో వ్యక్తి లేడు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించిన జస్టిస్ ఎస్‌ఏ బాబ్డే నేత ృత్వంలోని ధర్మాసనం.. విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. 1948 జనవరి 30న గాంధీజీ హత్యకు గురైన విషయం తెలిసిందే. నాథూరామ్ గాడ్సే తుపాకీతో కాల్చి బాపూజీని హత్య చేశాడు. ఈ కేసు విచారణ చేపట్టిన న్యాయస్థానం గాడ్సే, నారాయణ్ ఆప్టేకు ఉరిశిక్ష విధించింది. 1949 నవంబర్‌లో వీరిని ఉరి తీశారు. ఇదిలా ఉండగా.. బాపూజీ హత్య కుట్రలో మూడో వ్యక్తి ప్రమేయం ఉందంటూ ముంబయికి చెందిన పరిశోధకుడు పంకజ్ ఫడణీస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును మళ్లీ విచారించాలని కోరారు. దీనిపై గతేడాది అక్టోబరులో విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆ మూడో వ్యక్తి జీవించి ఉన్నాడో లేదో చెప్పాలని పిటిషనర్‌కు సూచించింది. కాగా.. ఈ కేసులో న్యాయసలహా కోరుతూ అమరేందర్ శరణ్‌ను అమికస్ క్యూరీగా నియమించింది. ఈ కేసుపై పరిశోధన చేపట్టిన శరణ్.. సోమవారం తన నివేదికను సమర్పించారు. 'గాంధీజీ శరీరంలో దొరికిన బుల్లెట్లు, అవి కాల్చిన పిస్టోల్, హంతకుడు, హత్యకు కుట్ర వీటిని పరిశీలిస్తే ఎలాంటి అనుమానం రావడం లేదు. గాడ్సే కాకుండా మరో వ్యక్తి గాంధీపై కాల్పులు జరిపాడనేదానిపై ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవు.

హెచ్‌బీఎల్ తప్పించుకుంటోందా ?

(మొదటి పేజీ తరువాయి)

ఘటన జరిగిన సమయంలో అక్కడ లేకపోగా విషయాన్ని ఉన్నతాధికారులు తెలియజేశాడు. అయినా సరే వారు కనీసం ఎందుకు స్పందించ కపోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఈ కేసులో ముక్కుపచ్చలారని మూగ మైనర్ బాలికను తీసుకెళ్లి పీఎస్‌ఈజెడ్‌లో తోట పనికి పురమాయించిన కాంట్రాక్టర్ ఎవరు ? లోనికి ప్రవేశించేందుకు అవసరమైన గుర్తింపు కార్డు కోసం ఆమె ఏయే గుర్తింపు పత్రాలు సమర్పించింది ? అసలు ఆమె వయసు ఎంతనేది తెలియకుండానే అధికారులు పనిలోకి తీసుకున్నారా? అనే విషయాలన్నీ తేలాల్సిన అవసరం ఉంది. దీంతో పాటుగా సెటిల్‌మెంట్ రోజు ఏం జరిగిందనేది తెలియాలంటే సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులు స్వాధీనం చేసుకోవాలి. కానీ అది ఇంత వరకు జరగలేదు. పీఎస్‌ఈజెడ్‌లో భద్రత కోసం 40లక్షల రూపాయలు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అక్కడ రికార్డు అయిన విషయం మొత్తం హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయానికి కూడా చేరుతుంది. కానీ అక్కడ నుంచి ఎలాంటి స్పందన కనపడడం లేదు. కనీసం శాఖా పరంగా కూడా చర్యలు తీసుకున్నట్టు కనిపించడం లేదు. ఇంత వరకు అధికారులు, కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోలేదంటే వారికి కంపెనీ యాజమాన్యం అండదండలు కూడా ఉన్నాయనిపిస్తోంది. ఒక మూగ గిరిజన బాలికకు ఇంత అన్యాయం జరిగితే దానిని ఎలా కప్పిపుచ్చాలా అని ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోకపోవడమే దీనికి నిదర్శనం. హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ వైజాగ్ యూనిట్ ఇన్‌ఛార్జి ఉమా పతి, హెచ్‌ఆర్ శ్రీనివాస్‌పై పోలీసులు ఇంకా ఎలాంటి చర్యలకు దిగకపోవడానికి వారికి యాజమాన్యం అందిస్తున్న మద్దతే కారణమని తెలుస్తోంది. కేసును నీరు గార్చే క్రమంలోనే వారి జోలికి వెళ్లడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులను తప్పించడం ద్వారా తమ కంపెనీ కూడా కేసుకు దూరంగా జరిగిపోవచ్చనే భావనతోనే లాలూచీలన్నీ నడుపుతున్నట్టు కొందరు భావిస్తున్నారు. అయితే అత్యాచార ఘటనను మాఫీ చేసే విషయంలో కంపెనీ అధికారుల పాత్ర కీలకంగా ఉండడం, ఏం జరిగిందనే దానికి ఆ కంపెనీ సీసీ ఫుటేజ్‌లే ఆధారంగా ఉన్న కారణంగా వెంటనే హెచ్‌బీఎల్ పవర్ ప్రాజెక్ట్స్ సంస్థపై కేసు నమోదు చేసి బాధ్యులందరినీ కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు.

ఎల్లాజీపై సహచరుడి దాడి

విశాఖక్రైం,న్యూస్‌లీడర్: హిజ్రా అనూష హత్య కేసు నిందితుడు ఎల్లాజీపై అతడి సహచరుడు కిశోర్ తీవ్రమైన దాడికి దిగాడు. ఎల్లాజీ కిశోర్‌తో కలిసి ధర్మానగర్‌లో నివాసం ఉంటున్నాడు. వీరిద్దరూ సహజీవనం చేస్తున్నారు.అయితే కొద్ది రోజులుగా కిశోర్ మరో యువకుడిని చేరదీయడం ప్రారంభించాడు. ఆ విషయం ఎల్లాజీకి తెలియకుండా ఉండేందుకు గాను రోజు రాత్రిపూట నిద్రమాత్రలు ఇచ్చేవాడు.అయితే ఆదివారం రాత్రి కూడా నిద్ర మాత్రలు ఇవ్వగా, ఎల్లాజీకి కాస్త ముందుగానే తెలివి వచ్చింది. అతడు మేల్కొనే సరికి కిశోర్, మరో యువకుడితో కలిసి ఉండడం కనిపించింది. పిమ్మట ఎల్లాజీ, కిశోర్ మధ్య వివాదం చోటు చేసుకుంది. అది కొట్టుకునే వరకు వెళ్లగా కిశోర్ ఎల్లాజీపై పిడి గుద్దులు కురిపించాడు. తీవ్రంగా దాడి చేయడంతో ఎల్లాజీ కాలర్‌బోన్స్ విరిగిపోయాయి.అలాగే అతడు ఎక్కడికైనా వెళ్లామనుకున్నా బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ ఎల్లాజీ తమకు ఫిర్యాదు చేశాడని కేసు నమోదు చేసిన 5వ పట్టణ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఎల్లాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

14న గోదా, రంగనాయకుల కల్యాణం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ధనుర్మాసోత్సవాలు సందర్భంగా ఈనెల 14న భోగి పండగరోజున బల్లిగిరిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా, రంగనాయకుల కల్యాణం నిర్వహించనున్నట్టు కార్యనిర్వాహణాధికారి కె. శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ ఉదయం 11గంటల నుంచి దేవస్థానం కల్యాణ మండపంలో ఈ జరగనున్న ఈ కల్యాణోత్సవంలో అందరూ పాల్గొనల్సిందిగా ఆమె కోరారు.

ధర్నాలతో దద్దరిల్లిన నగరం

బదిరుల ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి
జిల్లా బదిరుల అసోసియేషన్ డిమాండ్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: బధిరుల సంబంధిత ఉద్యోగాలును భర్తీ చేయాలని విశాఖ జిల్లా బధిరుల అసోసియేషన్ ట్రాన్స్‌లేటర్ దాడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీవిఎంసీ గాంధీ పార్కు దరి సోమవారం బధిరులు ధర్నా చేపట్టారు. ఈ మేరకు చంద్రశేఖర్ మాట్లాడుతూ రిజర్వేషన్ ప్రకారం 2017 ఏడాది జిల్లా కలెక్టర్ పేరున వికలాంగులకు అన్ని శాఖలలో ఖాళీలను దివ్యాంగులకు ప్రత్యేక నియమకములకు ద్వారా ప్రకటించారన్నారు. ధరఖాస్తులు స్వీకరించి సంవత్సరం గడుస్తున్న మెరిట్ జాబితాను ప్రకటించలేదని మండిపడ్డారు. అర్హతగల దివ్యాంగలకు ఉద్యోగఅవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇప్పటికే 2018 నియమకములు కూడా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అన్ని శాఖల్లో మార్చి 31 వరకు గడువు పెంచిన విధంగా రిజర్వేషన్ ప్రాతిపదికన ఖాళీలను వెరిఫికేషన్ ద్వారా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



నిరసన తెలుపుతున్న బదిరులు

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌లలో కూడా తమకు అవకాశం కల్పించి, పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు ఎస్. అనంత కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ. శివప్రసాద్, డి. జానికిరామ్, తదితరులు పాల్గొన్నారు.

జూమ్‌కార్ లైసెన్స్‌లు రద్దు చేయాలి
జిల్లా ట్రావెల్స్, టాక్సీ సంఘాల డిమాండ్



ధర్నా చేస్తున్న ట్యాక్సీ డ్రైవర్లు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: అనార్థాలుకు దారితీస్తున్న జూమ్‌కార్ లైసెన్స్‌లను తక్షణమే రద్దు చేయాలని జిల్లా ట్రావెల్స్, టాక్సీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి సోమవారం నిరసన చేపట్టారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ క్రెడిట్ కార్డు చూపిస్తే చాలు వారి చేతిలో కారు పెడుతున్నారని, వారు వచ్చిరాని డ్రైవింగ్‌లతో రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ అనేక అసాంఘిక కార్యక్రమాలకు కూడా చేసే అవకాశాలు వున్నాయన్నారు. ఇటువంటి సెల్ఫ్ డ్రైవింగ్ విధానానికి ప్రభుత్వం అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ విధానం తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాక్సీ క్యాబ్ అసోసియేషన్, విఘేశ్వర అసోసియేషన్, (ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్), గ్రేటర్ విశాఖ అసోసియేషన్ తదితర సంఘాలతో పాటు అధిక సంఖ్యలో ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

మొండి బకాయిలను వసూలు చేయండి : సీపీఐ


డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: లక్షల కోట్ల రూపాలయలు బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొట్టే బడాపారిశ్రామిక వేత్తలకు రుణమాఫీ చేయ్యడం నల్లధనాన్ని అరికట్టడమా అని సీపీఐ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో విశాఖనగరంలో పాత జైల్ రోడ్డు రెడ్డమ్ గార్డెన్స్ ఎదురు ఎస్‌బీఐ రీజినల్ కారాల్యం వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా నగర సీపీఐ కార్యదర్శి ఎం. పైడిరాజు మాట్లాడుతూ ఎస్‌బీఐలో 7,106 కోట్ల రూపాయలు రుణాలు ఎగ్గొట్టిన 63 మందికి రుణ మాఫీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. లిక్కర్ మాఫియా కింగ్ విజయ్‌మాల్యాకు 1,201 కోట్లు, విక్టరి ఎలక్ట్రికల్స్‌కు 93 కోట్లు, విక్టరీ ట్రాన్స్ అండ్ స్విచ్ గేర్స్‌కు 665 కోట్లు, ఘనశ్యామ్ దాస్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ 61 కోట్లు యాక్సిస్ స్ట్రక్చర్స్‌కి 51 కోట్లు, టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లి॥కు 93.68 కోట్లు, ఎస్ఎస్‌విజి ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 65.24 కోట్లు రుణాలు మాఫీచేసిందని ఇది పెద్దలకు ఊడిగం చేయ్యడం అని సీపీఐ విమర్శించింది. గతంలో ఆర్‌బీఐ రుణాలు తీసుకొని ఎగ్గొటిన వారికి దగ్గర నుంచి మొత్తం 28 కోట్ల మొండి బకాయిలు వసూలు చేయగలిగితే నల్లధనం అరికట్టడంతో పాటు దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని సామాన్యుడు విషయంలో



బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నేతలు

బ్యాంక్ వారు ప్రవర్తించే తీరు అన్యాయమని, పారిశ్రామికవేత్తలపైనా రుణాలు ఎగ్గొట్టే వారిపైనా కఠినంగా వ్యవహరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి. మార్కెండేయులు, నగర కార్యవర్గసభ్యులు జి. రాంబాబు, పి. ఈశ్వర రావు, ఎస్‌కె రహమాన్, నాయకులు టీఎస్ సుకుమారన్, ఎస్. నాగభూషణరావు, పి. చంద్రశేఖర్, సీహెచ్ గురుమూర్తి పాల్గొన్నారు.

ఫేఖర్ యాజమాన్య చర్యలు ఖండిస్తున్నాం



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: సుమారు వెయ్యిమంది కార్మికుల పొట్టను కొడుతున్న గరివిడి ఫేఖర్ మేనేజ్‌మెంట్ చర్యలును తీవ్రంగా ఖండిస్తున్నామని ఫేఖర్ లేబర్ యూనియన్ చీపురుపల్లి అధ్యక్షుడు గంటాపాపారావు తెలియజేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి సోమవారం నిరసన తెలియజే శారు.క్యాంటిన్ కూడా లేకుండా కార్మికులు ఆకలితో పనులు చేయి స్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని వేదన వ్యక్తం చేశారు. వారు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలుపై అధికారులు దృష్టికి తీసుకువెళ్ళిన ఫలితం లేదని అన్నారు. ఇప్పటికి కైనా అధికారంలో వున్న టీడీపీ కాని ప్రతిపక్షం వైసీపీ కాని కార్మికులుకు అండగా వుండి మేనేజ్‌మెంట్ పెట్టే బాధలు నుండి కార్మికులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సూరప్పడు, ప్రధాన కార్యదర్శి రాజన రమణ, జిల్లా అధ్యక్షుడు బోనికృష్ణ, మండల అధ్యక్షుడు మద్దాల రమణ, అదపాక దాలిరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెలగపూడిపై చర్యలు తీసుకోవాలి

వైసీపీ నగర అధికార ప్రతినిది పీతల మూర్తి యాదవ్

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: సంక్రాంతి సంబరాలపేరిట కోడి,పొట్టేళ్ళ పందాలను ప్రోత్సహిస్తున్న తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నగరఅధికార ప్రతినిది పీతల మూర్తియాదవ్ అన్నారు.సోమవారం తూర్పునియోజకవర్గ వైసీపీ కార్యవర్గసభ్యులంతా కలిసి ఈవిషయమై నగర డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.ఫకీరప్పకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హైకోర్టు కోడిపందాలను నిషేదించినప్పటికీ తూర్పు నియోజకవర్గంలో వెలగపూడి ఆధ్వర్యంలో సంక్రాంతికి కోడిపందాల నిర్వహణకు సర్వం సిద్దంచేశారన్నారు. ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిదిలో ముడసర్లోవపార్కు వెనుక రామకృష్ణానగర్‌లో పందాలకోసం రెండెకరాలస్థలాన్ని ట్రాక్టర్లతో చదును చేశారన్నారు. బదుగు,బలహీన మధ్యతరగతి వారిని జూదరులుగా తయారుచేస్తున్నా రన్నారు. జూదంతోపాటు రాత్రి అయితే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా రన్నా రు.పందాలకు సిద్దమవుతున్న,పురిగొల్పుతున్న వారిని ముందుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. గతేదాది వెలగపూడి అద్వర్యంలో కోడిపందాలు జరిగినపుడు స్ధానిక పోలీసులు సమాచారం వున్నప్పటికీ ఏమిచేయలేక పోయారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వెలగపూడి అతని



సీపీకి కంప్లైయింట్ ఇచ్చేందుకు వెళుతున్న వైసీపీ నేతలు

అనుచరులపై చర్యలుతీసుకోవాలన్నారు.ఎస్‌సీసెల్ నగర అధ్యక్షుడు బోని శివరామకృష్ణ,బీసీసెల్ నగర అధ్యక్షుడు కె రామన్నపాత్రుడు,ఎస్‌సీసెల్ రాష్ట్ర కార్యదర్శి రాజుబాబు,వార్డుల అధ్యక్షులు లొడగల రామ్మోహన్,బగద సురేష్,అప్పారి గిరిబాబు, రాగతి అచ్యుతరావు,గుడ్ల పోలిరెడ్డి, రాజు దాసు, 9వ వార్డు యువజనఅధ్యక్షుడు పల్లా శ్రీను,నరాల సత్తిబాబు, రాష్ట్రప్రచార కమిటీ కార్యదర్శి ఎస్‌కె ఆలీ తదితరులు ఫిర్యదు ఇచ్చిన వారిలో వున్నారు.

ముగిసిన చందన దీక్షలు





సింహాచలం, న్యూస్‌లీడర్: సింహాద్రి అప్పన్న 32 రోజుల చందన మాలల దీక్షవిరమణ సోమవారంతో పూర్తి అయ్యింది. సుప్రభాత వేల అప్పన్న భక్తుల స్వామివారికి విశేష పూజలు జరిపి పాదయాత్ర ద్వార స్వామి మెట్ల మార్గం నుంచి మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో, హరినామ స్మరణలతో, సింహగిరి చేరుకున్నారు. సింహగిరిపై స్వామివారిని అమ్మవారలను, పాత కళ్యాణ మంటపంలో దేవస్థానం వైదిక వర్గాలు మాలా విసర్జన కార్యక్రమాన్ని చేసారు. భక్తుల తీసుకువొచ్చిన ఇరుముడిని, గ్రాసాలను, తీసుకున్నారు . అనంతరం యాగశాలలో మహా పూర్ణాహుతి, మంగళశాసన కార్యక్రమాలకు పూర్తి చేసారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం ఈఓ రామచంద్రమోహన్ ఎమ్మెల్యే గణబాబు, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు అప్పన్న భక్తులకు స్వామివారి ఉచిత ప్రసాదం, దర్శనం, అన్న ప్రసాదాన్ని అంద జేశారు. గిరిజన భక్తులకు దేవస్థానం ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది.

మత్స్యకారలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: మత్స్యకారలను ఎస్టీలో చేర్చేవరకు పార్టీలకు అతీతంగా వారి పోరా టానికి పూర్తి మద్దతు ఇస్తామని వైసీపీ పెందుర్తి సమన్వయకర్త ఎ. అదిప్‌రాజ్ తెలియజేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలేనిరహార దీక్షలు సోమవారం 13 రోజుకు చేరుకుంది. వైసీపీ నాయకులుతో పాటు సామాజిక వేత్త బొలిశెట్టి సత్యన్నారయణ, ఎఐసిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి. రామారావు, జాతీయ నాయకులు రేవు బాబురావు, మాజీ ఎమ్మెల్సీ రేవు రత్నకుమారి సంఘీబావం తెలియజేశారు. ఈ మేరకు టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చంద్రబాబు 58 పేజీలతో 638 హామీలు ఇచ్చార న్నారు. కాని ఏ వర్గానికి కూడా పూర్తిగా ఇచ్చిన హామిలు నేరవేర్చ కుండా మోసం చేశారన్నారు. ఇచ్చిన హామిపై అడగడానికి వెళ్ళిన మత్స్య కారుల పెద్దలుపై గళంమెత్తడం, తాటతీస్తా, తొక్కతీస్తామనడం దారుణ మన్నారు. రౌడీ రాజకీయాలు చేస్తే సహించేది లేదని, మత్స్యకారులకు అం డగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గరికిన గౌరీ, గంపల గిరిధర్, మత్స్యకార నాయకులు వాసుపల్లి కృష్ణయ్య బర్రి కొండబాబు, కంటుముచ్చు తాతారావు, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోలాగరువులు మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు , కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, మూగి సూర్యనారాయణ, డి. రామకృష్ణ, మూగి రాముడు, మైలపిల్లి లక్ష్మణరావు, కెప్టెన్ రామారావు, ఎం. దాసు తిరుపతి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా వర్ణాస్ వస్త్రదుకాణం ప్రారంభం
-హాజరైన ఉపముఖ్యమంత్రి చిన్నరాజప్ప, ఎమ్మెల్యేలు



షాపును ప్రారంభిస్తున్న చినరాజప్ప, ఎమ్మెల్యేలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: అంతర్జాతీయంగా పెరొందుతున్న విశాఖలో ఇటువంటి వర్ణాస్ లాంటి వస్త్రాదుకాణాలు అవసరమని ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప అన్నారు. సీతంధారలో సోమవారం వర్ణాస్ షాపింగ్ మాల్‌ను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయనతో పాటు ఎమ్మెల్యేలు పి. విష్ణుకుమార్ రాజు, వెలగపూడిరామకృష్ణబాబు, నల్లమల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వస్త్రరంగంలో వర్ణాస్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మాల్ అదినేత వి. వెంకరెడ్డి మాట్లాడుతూ విశాఖలో రెండోవ షోరూం సీతంధారలో ప్రారం భించడం జరిగిందన్నారు. నరసింహానగర్‌లో ఇప్పటికే ప్రజాధారణ పొందిం దన్నారు. మహిళలకు అవసరమైన వస్త్రాలు, ఫ్యాజీలు, చీరలు, మెటీరియల్స్, చుడీదార్‌లుతో పాటు వస్త్రాభరణాలు, టైలరింగ్ అన్ని ఒకే చోట లభ్యమయ్యేవిధంగా 2వేల చదరపు అడుగుల విశాలప్రాంగణంలో వర్ణాస్ రూపుదిద్దుకుందన్నారు. విశాఖ ప్రజలు మరింత ఆదరిస్తారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధుశ్రీలత, మేనేజింగ్ పార్టనర్స్ శ్రీలక్ష్మి, శ్రీని వాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి

గాజువాక, న్యూస్‌లీడర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి-మా ఊరు సభలు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం జోన్-5 పరిధిలోని గాజువాక బిసిరోడ్డులో 50,62వ వార్డుల జన్మభూమి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంపై ప్రజలు నమ్మకంతో తమతమ వినతలు, సమస్యలు పరిష్కారం కోరుతూ దరఖాస్తులు చేస్తున్నారన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జన్మభూమి సభలపై ప్రజా విశ్వాసం పెంపొందేలా అధికారులు పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే అందరికీ ఇళ్ళు కార్యక్రమాన్ని అర్హులైన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం వేగవంతం చేసేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకులను లబ్దిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అధ్యక్షతన



జన్మభూమి సభలో జివిఎంసి కమిషనర్ హరినారాయణ, ఎమ్మెల్యే పల్లా

జరిగిన ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కె వేణుగోపాల్, జెడ్పి సోమన్నారాయణ, వివిధశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

గ్రామీణ చేతి వృత్తులను ప్రోత్సహించాలి

కేంద్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి సంతోష్ గనగ్వర్

ఏయూ,న్యూస్‌లీడర్ : తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభంబించేలా పురాతన హస్తకళలను ప్రజలకు చేరువ చేసేందుకు క్రాఫ్ట్ మేళాలు ఉపయోగాపడతాయని రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మురళీధరరావు తెలిపారు. ఏయూ లోని ఇంజనీరింగ్ స్టేడియంలో క్రాఫ్ట్‌మేళ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 8 వరకు జరిగిన క్రాఫ్ట్ మేళలో ఇంజనీరింగ్ కాలేజి స్టేడియంలో నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభంభించే పురాతన హస్తకళలను నానాటికీ కనుమరుగవుతున్నాయన్నారు. అనంతరం విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ గ్రామీణ కళలను ప్రోత్సహించడమే ధ్యేయంగా, అయా వృత్తులు చేసే కళాకారులు వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ చేతివృత్తులను ప్రోత్సహించడం క్రాఫ్ట్ మేళా ముఖ్య ఉద్దేశమని, చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తులను, కళాకృతులను నేరుగా విక్రయించుకోగలిగేలా క్రాఫ్ట్ మేళాలు కృషి చేస్తోందన్నారు. అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అనంతరం కేంద్ర కార్మిక మరియు ఉపాధికల్పన శాఖ మంత్రి సంతోష్ గనగ్వర్ మాట్లాడుతూ విదేవి వస్తువు వినియోగం వద్దు-స్వదేశీ వస్తువులు వినియోగించాలని కోరారు. కేంద్రం ప్రవేశ పెట్టుతున్న పదకాలను చిన్న తరహ వ్యాపారులు ఉపయోగించుకోవాలన్నారు.కేంద్రం పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న ప్రసూతి మహిళలకు 6 నెలలు పాటు ఇ.యస్ .ఐ ద్వారా జీతాలు మరియు మెటర్నిటీ లీవ్ లభించేలా చట్టాలు రూపకల్పన చేస్తున్నామన్నారు. అనంతరం విశాఖ




మాట్లాడుతున్న మంత్రి సంతోష్ గనగ్వర్

నార్త్ శాసన సభ్యులు మాట్లాడుతూ వివిధ రంగాలకు చెందిన కళాకారులు తమ చేతి వృత్తులతో తయారు చేసిన వస్తువులను, రాష్ట్రస్థాయి ప్రదర్శన కోసం తీసుకువచ్చామన్నారు. నగరంలో 3 రోజుల పాటు జరిగే ప్రదర్శనలో వినియోగదారులకు వీటిని అందుబాటులో తీసుకువచ్చినట్లు తెలిపారు. మార్కెట్ ధరలతో పోలిస్తే క్రాఫ్ట్ మేళాలో విక్రయించే కళాకృతులు తక్కువ ధరకు లభిస్తాయన్నారు. హ్యాండీ క్రాఫ్ట్ విభాగంలో హస్త కళాకారులు రూపొం దించిన కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఇత్తడి, రాగి, ఆర్టిస్టిక్ మెటల్ వస్తువులు, బంజారా హ్యాండ్ ఎంబ్రాయిడరీ, ఉత్పత్తులను వినియోగ దారుల కు అందుబాటులో లభిస్తున్నాయన్నారు. విశాఖలోని ఫోర్టు ట్రస్టు వారు కేటాయించిన 500 పడక శిధిలమవ్వడంతో పునఃప్రారంభిస్తున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో హస్తకళల నిపుణులు సమిత, ఫోర్టు ట్రస్టు చైర్మన్ కృష్ణబాబు,నగర బీజేపీ సభ్యులు నాగేందర్, చేనేత హస్త కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు

బ్రహ్మకుమారి రమాదేవి

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఏకాగ్రతతో మానసిక ఒత్తిడిని జయించవచ్చునని బ్రహ్మా కుమారీస్ ప్రతినిధి రమాదేవి వెల్లడించారు. సోమవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భగవంతుడు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమే భగవంతుడు అని మానవ దేహం రక్త మాంసములా కనిపిస్తున్న ఒక అత్యున్నత కంప్యూటర్ అని పేర్కొన్నారు. రక్త ప్రసరణ శక్తి, నాడీ వ్యవస్థ, మెదడు శరీరాన్ని నడుపిస్తున్నాయని చెప్పారు. మెదడు మానవ శరీరంలో కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. మనిషి నిత్య జీవితంలో అసంతృప్తి, అలసట, ఆందోళన, అనారోగ్య పరిస్థితులు మానసిక ఒత్తిడి వల్లే వస్తాయని పేర్కొన్నారు ఒత్తిడిని జయిస్తే మనిషి ఆరోగ్యంతో పాటు నిత్యం సంతోషంగా ఉంటాడని తెలిపారు. ఈ ఒత్తిడిని జయించేందుకు తాము కొన్ని కోర్సులను నేర్పిస్తున్నామని చెప్పారు.సుమారు ఐదు రోజుల పాటు ఈ కోర్సును నేర్పించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మీడియం సోదరులకు ప్రతి రోజు 45 నిముషాల పాటు ఈ కోర్సులో పలు విషయాలను వెల్ల డించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది అన్నారు. వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ కోర్సులో నేర్చుకునే దాని వలన పూర్తి ఏకాగ్రత లభించి, మానసిక ఒత్తిడిని కూడా జయించడం జరుగుతుం దని వెల్లడించారు. పలు అనారోగ్య దామస్యల నుంచి కూడా బయట పడవచ్చని చెప్పారు. మీడియా ప్రతినిధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్‌ని విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు, బ్రహ్మా కుమారీస్ ప్రతినిధులు లలిత, సౌమ్య, మణి తదితరులు పాల్గొన్నారు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న రమాదేవి, శ్రీనుబాబు

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు
పుష్యమాసం
శుక్లపక్షం

బ.అష్టమి సా. 4:15 వరకు
చిత్ర రా. 2:54 వరకు
వర్జ్యం ప. 10:00 నుండి 11:42 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము: రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా: మ. 2-42 నుండి 4-24 వరకు

విశాఖపట్నం
మంగళవారం 9-1-2018

అది బల ప్రదర్శనే..!

సహరన్‌పూర్‌కు చెందిన దళిత యువనేత చంద్రశేఖర్ ఆజాద్‌కు ఓ కేసులో బెయిల్ మంజూరైనప్పటికీ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఆయన్ను బయటకు విడుదల చేయలేదు. జాతీయ భద్రతచట్టాన్ని ప్రయోగించి జైల్లోనే కొనసాగిస్తోంది. పహలుఖాన్ హత్యకేసులో ప్రభుత్వమే నిందితుడిపై ఆరోపణల్ని వెనక్కితీసుకుంది. దాద్రి మత అల్లర్లలో అఖ్లాఖ్ అనే ముస్లిం హత్యా నిందితుల్లో ఒకరు మరణించిన సందర్భంలో కేంద్రమంత్రి మహేష్‌శర్మ ఘనంగా నివాళులర్పించారు. రాజస్థాన్‌లోని రాజసముంద్ పట్టణానికి చెందిన అఫ్రాజుద్దీన్‌ను బహిరంగంగా హత్యచేసిన శంభులాల్‌ను పోలీసులు వెనకేసుకొస్తున్నారు. పైగా చిన్న అపోహ కారణంగానే దురదృష్టవశాత్తు ఈ హత్య జరిగిందని చెబుతున్నారు. బహదూర్‌ఘడ్ వద్ద రైల్లో మూకుమ్మడి దాడి కారణంగా ప్రాణాలు కోల్పోయిన జునైద్ కుటుంబ సభ్యుల పట్ల పోలీసులు అమర్యాదకరంగా వ్యవహరిస్తున్నారు. దర్యాప్తు తీరును ప్రశ్నించ దాన్ని ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతోంది. ఇలాంటి సంఘటనలే హిందుత్వ భావజాలంపై హిందువుల్లోని అణగారిన వర్గం తిరుగుబాటుకు కారణాలౌతున్నాయి. **2018** ప్రారంభం రోజునే భీమా–కోరెగావ్‌లో దళితులు తమ సంఘటనా శక్తిని చాటేందుకు సమాయత్తమయ్యే పరిస్థితులకు దారితీసింది. ఈ ఏడాది తొలిరోజు నుంచి దేశంలో ఘర్షణలు మొదలయ్యాయి. గతం లో రెండు మతాల మధ్య ఇవి జరిగేవి. ఇవి ఒకే మతంలోని ఆధిపత్య ధోరణులపై తిరుగుబాట్లుగా వీటిని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పుణె సమీపంలోని భీమా–కోరెగావ్‌లో ఈసారి దళితులు జరుపుకున్న విజయోత్సవాల్ని కేవలం రెండువందల ఏళ్ళ నాటి పేష్వాలపై అణిచివేతకు గురైన మహార్లు సాధించిన విజయానికి ప్రతీకగానే కాదు.. ప్రస్తుతం రోజూ దేశంలో ఏదొక ప్రాంతంలో జరుగుతున్న అణిచివేతకు, నరమేధానికి వ్యతిరేకంగా కూడానని ముందుగానే విశ్లేషకులు హెచ్చరించారు. మహారాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ బ్రాహ్మణుడు. రెండొందల ఏళ్ళ క్రితం ఈ ప్రాంతాన్ని అప్రతిహతంగా పాలించిన పేష్వాలు కూడా బ్రాహ్మణులే. అప్పటి నుంచి మరాఠా యోధులకు, బ్రాహ్మణులకు సరిపడదు. ఇప్పుడు మహారాష్ట్ర కీలకనేత శరద్‌పవార్ కూడా మరాఠా యోధుడే. ఈ రెండు జాతులకు మధ్య పచ్చగడ్డి వేయకుండానే భగ్గుమంటుంది. ఈ దశలో సంఖ్యాపరంగా అత్యధికులైన మహార్లు చారిత్రక నేపథ్యంతో కూడిన భీమా–కోరెగావ్ ద్విశత వార్షి కోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని సంకల్పించారు. సహజంగానే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో తమ సత్తా చాటేందుకు ఇలాంటి అవకాశాన్ని ఎవరైనా వినియోగించుకుంటారు. అయితే శాంతి యుతంగా సాగుతున్న ప్రదర్శనపై ఒక్కసారిగా బయట నుంచి దాడులు జరిగాయి. ఇది మహార్, పేష్వాల మధ్య సమసిపోయిన వైరాన్ని తిరిగి రెచ్చగొట్టడానికా లేక మహార్, మరాఠాల మధ్య కొత్తగా వైరాన్ని సృష్టించడానికా అన్నది ఇంతవరకు ఇతమిద్ధంగా తేల్లేదు. అయితే బీజేపీ మాజీ కార్పొరేటర్ మిలింద్, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం, ఘర్షణలకు వెనుకుండి ప్రోత్సహించారంటూ వీరిపై కేసులు నమోదు చేయడం తో ఈ అల్లర్లు సరికొత్త సందేహాలకు తావిస్తున్నాయి. ఏడాదిన్నర క్రితం ఒక మరాఠ బాలికపై కొందరు దళిత యువకులు అత్యాచారా నికి ఒడిగట్టారు. దీంతో దళితులు, మరాఠాల మధ్య వివాదం చిలికి చిలికి అప్పట్లో గాలివానగా మారింది. రెండుమాసాల్లోనే ఇది సద్దు మణిగింది. అప్పటి నుంచి ఇరువర్గాల మధ్య ఎలాంటి సంఘర్షణ లేదు. ఇప్పుడు ఈ వివాదం నేపథ్యంలోనే మహార్లపై ఓ వర్గం దాడికి పాల్పడే అవకాశాలు లేకపోలేదు. పోలీసులు కూడా సందేహిస్తున్నారు. రెండొందల ఏళ్ళ క్రితమే ఈ ప్రాంతంలో బ్రాహ్మణులు, మహార్ల మధ్య వివాదాలుండేవి. అయితే రానురాను ఇరువర్గాలు దీన్ని మర్చి పోయాయి. సత్సంబంధాలు కొరవడ్డా పరస్పర ఘర్షణ వాతావరణం మాత్రం లేదు. తాజా దాడులు తిరిగి మూడు ప్రధాన కులాల మధ్య అగ్నికి ఆజ్యం పోశాయి. కొంతకాలంగా మహారాష్ట్రలో బలమైన వర్గం మరాఠాలు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఇందుకు కారణం వారు ఇక్కడ అధికారానికి దూరం కావడం. మరాఠాలకు ఆదినుంచి ఓ మానసిక ప్రవృత్తి ఉంది. తాము ఏలేందుకే పుట్టామని వారు భావిస్తారు. మహారాష్ట్రకు దీర్ఘకాలం మరాఠాలే ముఖ్యమంత్రులుగా ఉన్నారు. కానీ ఫడ్నవీస్ రాకతో ఒకప్పటి పేష్వాలైన బ్రాహ్మణుల పెత్తనం తిరిగి ఈ రాష్ట్రంలో జోరందుకుంది. ఇటీవల దళితులు ఆత్మగౌరవ నినాదాన్ని అందిపుచ్చుకున్నారు. అత్యధిక సంఖ్యాకులైన తమకే అధికార పగ్గాలు కావాలంటూ రాజకీయ ప్రాభల్యానికి ప్రయత్నాలు మొదలెట్టారు. వాస్తవానికి ఎప్పుడో **1818** జనవరి **1**న ముగిసిన పోరాటానికి సంబంధించి రెండొందల ఏళ్ళ తర్వాత ఇప్పుడు దళితులు రోడ్లపైకొచ్చి విజయోత్సవాన్ని నిర్వహించుకోవడం ఖచ్చితంగా మరాఠాలు, బ్రాహ్మణులకు వ్యతిరేకంగా తమ శక్తి ప్రదర్శనకేనని భావిస్తున్నారు.

ఆంగ్ల పదకోశాల్లో కొత్తమాటలండోయ్!



రామతీర్థ
9849200385

రీడింగ్ రూమ్

రీడింగ్ రూమ్ పాఠకులకు కొత్త ఏడాది శుభాకాంక్షలు. మాటలూ, నవ్వులూ, మనిషిని ఇతర ప్రాణి జాతుల నుంచి వేరు చేస్తాయి. మాట 'పలుకు' నుంచి 'రాత' గా మారడానికి లక్షల ఏళ్ళు పట్టి ఉండవచ్చు. ఈ మాటలు శబ్ద సముదాయం ఒకటే అయినా అవి పలికే తీరు బట్టి వేర్వేరు భాషలుగా గుర్తింపు పొందుతున్నాయి. ఒక భాషలోని మాటలన్నీ ఒక చోట చేర్చడమనేది చాలా పాతకాలం నుంచీ చేస్తున్నాము. అప్పటికి ఖరారు అయిన, వాడుకలో ఉన్న మాటలను ఒక చోట చేరిస్తే, అది నిఘంటువు అవుతుంది. దీన్నే ఏదైనా రెండు భాషలకు కలిపి నిర్మాణం చేయడం, మానవ సమాజాన్ని కలగలిపి ఉంచే పని. అలా చేయడానికి ఒక భాషే కాక రెండో భాష కూడా క్షుణ్ణంగా రావాలి. భాషలు రావడం, మాట లు తెలియడం అంటే, ఆ సంస్కృతి తో మనకు గల బలమైన, లోతైన అవగాహన తోనే ఇది సాధ్యం. అలా ఒక పద కోశం చూస్తే, ఒక సమాజ చరిత్ర తెలియాలి. అది నిఘంటువుల విశాల ప్రయోజనం.

అందుకే భాషకు సంబంధించి అక్షరాల క్రమంలో ఒక మాటల మూట తయారయ్యేటప్పుడు దాన్ని 'శబ్ద రత్నాకరం' అన్నారు. అంటే శబ్దాల సముద్రం అని అర్థం. సముద్రం అనడం ఎందుకూ అంటే, నిత్యం కొత్త మాటలు వచ్చి కలుస్తాయి, ఇతర దూర జాతుల ప్రజల రాక పోకలవలనా, యుద్ధాల వలన, పారిశ్రామిక మార్పుల వలనా, సాంకేతిక పరికరాల వాడుక వలనా, ఏ సమాజంలోనైనా, మాటలు పాతవి కొంత వెనుక పడగా, కొత్తవి వచ్చి చేరుతుంటాయి. ఇదొక సజీవ ప్రవాహం. వీటిని అంచనాలు కట్టి, తమ వర్తమాన భాషా పద సంపదలోకి చేర్చుకోవడం, భాషా సమాజాలు చేస్తూ ఉంటాయి. ఇలా భిన్న భాషల్లో, ఖండ ఖండాల్లో ఎప్పుడూ మనకు పాత కొత్తల మేలు కలయిక కనిపిస్తూ ఉంటుంది. ఈ పని , మన దేశం విషయంలో, గత రెండు శతాబ్దుల కాలంలో అప్పట్లో పాలిస్తున్న బ్రిటిష్ అధికారులు, మన భాషా వేత్తలు పూనికతో చేశారు. దాని కారణంగా ప్రఖ్యాతమైన పదకోశాలు అయిదారు ఉన్నాయి. ఈ పని ఇప్పుడు మన దేశంలో, మన దేశి భాషల్లో అంత చురుకుగా, శాస్త్రీయంగా జరగడం లేదు. కానీ పాశ్చాత్య భాషలు ఈ వేగానికి అనుగుణంగా తమ పద సంపద సవరిస్తూ ఉన్నాయి.

ఆంగ్ల భాష ఎన్నో విదేశీ భాషల పదాలను స్వీకరించి తన పునాది విశాలం చేసుకున్నది. ఇది వారి నిరంతర ప్రక్రియ. ఈ మాటలు మా భాష కాదు కదా, ఇవి వచ్చి చేరితే, మన భాష అస్తిత్వం ఏమై పోతుంది అన్న భయం వారికి లేదు. పైపెచ్చు ఈ మాటలను అన్య దేశ్యాలుగా చెప్తూ, వాటికి ఆంగ్ల వాడుకలో గుర్తిస్తూ వారు చేసే పని వలన, ఇక ఎవరైనా ఆంగ్లంలో రాసేటప్పుడు, ఇలా చేరిన మాటలకు ఇంగ్లిష్ మాటలు రాయనక్కరలేదు, అనువాదకులుగా, వారి డిక్షనరీ గుర్తిస్తున్న కొత్త మాటలను యథాతథంగా వాడవచ్చును. ఇది 2016 సంవత్సరానికి జరిగినప్పుడు ఏకంగా పన్నెండు భారతీయ పదాలను ఆక్స్ఫర్డ్ డిక్షనరీ స్వీకరించింది. ఈ మాటలు వరుసగా " 'అయ్యో', 'బద్మాష్', 'భేల్పురి', 'చట్నీ', 'మాడిదార్', 'దీదీ', 'దాభా', 'ఘీ', 'మసాలా', 'పక్కా', 'పూరీ', 'యార్' అనే మాటలు. ఈ మాటలు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్లంలో ప్రజల వాడుకలో ఉండడం, అలాగే, వీటికి రచనా పరమైన ఉపయోగం, పత్రికా రచనలో గానీ, సాహిత్య రచనలో గానీ విస్తృతంగా ఉండడం, నిఘంటువులో స్థానం పొందడానికి ప్రాథమిక అరతలు.

అలాగే ప్రజల భాషలు వాడేటప్పుడు వీటితో వ్యవహారం నడుస్తుందా లేదా అని దృష్టి పెడతారే తప్ప, ఇది మన భాషలోని మాటా, లేక వేరే భాషలోంచి మన వాడుకలో స్థిరపడ్డదా అన్నది పట్టించుకోరు. ఇది జీవశక్తి గల రచయితలు గుర్తించి, తమ రచనల్లో ప్రయోగిస్తారు. వాడుక భాష అని గురజాడ వారు అనగానే, వారి కన్యాశుల్కంలో వాడిన భాషలో మన ప్రాంత భాష అయిన తెలుగు, సంస్కృతం, ఉర్దూ, ఇంగ్లిష్ భాషలు ఉండడం సర్వ సహజం. భారత దేశంలోని ప్రతీ భాష, ఈ మూడు భాషల ప్రభావంతోనే ఉంటుంది, తన స్వరూప వికాసాల్లో, శతాబ్దాల కాలంలో ఈ ప్రవాహాలు ఒకదానితో ఒకటి కలగలిసిపోయి, ఇవాళ ముప్పేటగా దేశి భాషలతో కలిసి సహజీవనం చేస్తున్నాయి. ఈ శాస్త్రీయ దృష్టితో మనం నేడు మన పద సంపదను తీర్చడం ఒక చారిత్రిక అవసరం.




ఇందుకు ఇతర భాషల నుంచి వచ్చిన పదాల స్వీకారం, వాటిని ఆమోదించడం, అనేది ఒక ప్రక్రియ కాగా, మన భాషలోనే కొత్త పదబంధాలు జనం వాడుకలో పుట్టి బలపడి, ప్రభంజన సమాన ప్రభావాన్ని చూపవచ్చును, అప్పుడు అటువంటి కొత్త కలగలుపు మాటలను, కూడా విస్తృత, సామాజిక, రాజకీయ, సంస్కృతిక అర్థంలో పదకోశాల పల్లకీ ఎక్కించడం, భాషా సాంఘిక శాస్త్రవేత్తల కర్తవ్యం. దీన్ని కూడా పాశ్చాత్య భాషల విషయంలో నిత్యనూతనంగా పాటిస్తున్నారు. అందుకు ఉదాహరణ, ఈ 2017 కై, ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ ఆమోదించిన ప్రథమ శ్రేణి మాట "యూత్ క్వేక్" ! క్వేక్ అంటే కంపం, హటాత్ కదలిక అని అర్థం. ఈ మాట ముందు మనకు ఎర్త్ క్వేక్ గానే తెలుసు, భూకంపం అనే అర్థంలో ఈ మాటను ఆంగ్ల భాషలో వాడుతారు. అయితే, ఇప్పుడు కొత్త మాట, సాంస్కృతిక రెలవెన్స్ (ప్రాసంగికత) తో యూత్ క్వేక్ , "వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2017" గా గా తాము తమ పదసంపదలో పొందుపరుస్తున్నాము అని తమ డిక్షనరీ డివిజన్ ప్రెసిడెంట్ కేస్పర్ గ్రైథ్వోల్ మాటల్లో ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ ప్రచురణ సంస్థ ఇటీవల ప్రకటించింది. నిజానికి ఈ మాట కొత్తదేమీ కాదు. దీని వాడుక 1965నుంచీ పత్రికా రచనలో ఉన్నది. 'వోగ్' పత్రికా సంపాదకురాలు దయానా వ్రీలేండ్ ఈ మాటను యువతలో సాంస్కృతిక ఉత్తేజానికి ప్రతీకగా తన పత్రికారచనలో వాడింది.

1965లో గల సాంస్కృతిక నేపథ్యం ఏమిటంటే, 1946-1964 మధ్య పుట్టిన తరాన్ని "బేబీ బూమర్స్" అన్నారు. వీరు యుక్త వయసుకొచ్చిన కాలం 1965, స్త్రీలకు మరింత సాధికార స్వరం, హక్కుల దఖలు సాధ్యమవుతూ, స్త్రీల ముస్తాబు గదులు, బ్యూటీ సేలన్ (బోటిక్) లు గా మారుతున్న కాలంలో ఆమె ఈ 'యూత్ క్వేక్' మాట ద్వారా, ఈ సాంఘిక పరిణామాలను తెలపడం లక్ష్యంగా రాసింది. ఇప్పుడు 2017లో మరి ఈ మాట ఉన్నట్టుండి ఎలా కొత్తదనాన్ని సంతరిం చుకున్నది? అది ఆక్స్ఫర్డ్ డిక్షనరీ పద పరిశీలన, సాంఘిక ప్రభావ అంచనా బృందాల మాటల్లోనే తెలుసు కుంటే బాగుంటుంది. "యువత కార్యాచరణ వలన ప్రభావితం అయిన ప్రముఖమైన రాజకీయమైన, సాంస్కృతికమైన, సాంఘికమైన మార్పు'' దీన్ని'యూత్ క్వేక్' అంటున్నారు అంటే యువకంపం. ఇదీ భూకంపం లాంటిదే. దీని రిక్టర్ స్కేల్ సమాజ ఉపరితల నిర్మాణాలను కుదిపేసి, కూల్చేయవచ్చు. అందుకే దీనికి యువ కంపం అని పేరు. కారకులు యువత, కార్యం సాంఘికమైన కుదుపు, కారణం, నేటి తీవ్ర నైయుక్తిక, ఆధిపత్య ధోరణులతో,సంపన్న వర్గాలు కోట్లాది యువజనులకు ఏ ఆశా లేని సమాజాన్ని వారి మీద రుద్దడం.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటూ , కొత్త పదాల చేరికే భాషా విప్లవం అనుకుంటే ఒక మాట కాదు, ఇలా ఎన్నో మాటలు భాషలో తమ జెండాలు ఎగుర వేస్తున్నాయి. ఇంక తమ సాంస్కృతిక ప్రాముఖ్యత చాటి చెప్పుకుంటూ "మిల్క్ షేక్ డక్, నైట్ (ఫేజిలిటీ, యూనికార్న్, కొంప్రోమాట్, ఫ్రోషైక్, న్యూస్ జాకింగ్, గోర్ప్ కోర్, యాంటీఫా" ఇవన్నీ (కొన్ని పాతవే- పాత అర్థాలతో ఉన్నా) కొత్త అర్థాలతో 2017 లో డిక్షనరీల ప్రవేశం చేశాయి. తెలుగు డిక్షనరీల విషయంలో మనం ఇందులో సగం పూనికతోనైనా నడుం బిగించి, పద సంపద వర్తమానానికి తగ్గట్టుగా విస్తృతీకరణ చేయడం, ఈ 2018లో ఒక ప్రధాన లక్ష్యం కావాలి.

అన్నింటినీ త్యజించాడు

బుద్ధుడు సందేశాలు



అలా చూస్తుండిపోయాడు. భార్యాపిల్లలను విడిచిపెళ్లడం అతనికి బాధకలిగించింది. వెళ్లిపోవడానికి మనస్సు నిశ్చయించుకొన్నా కళ్ళవెంట నీరు ధారలు కట్టింది. కన్నీళ్ళను ఆపడం అతని వశం కాలేదు. అయినా అతని నిశ్చయం మారలేదు. నిర్ణయం సడలలేదు. గుండె దిటవు చేసుకొని, విషాద ఛాయలను అణచివేసి దృఢ చిత్తంతో, కృత నిశ్చయుడై రాజమందిరం వదిలి బయటకు వచ్చాడు.

బోధిసత్వుడు గుర్రాన్ని ఎక్కి బయటకు వస్తుండగా బహిద్వారం వద్ద మారుడు నిలబడి అయన్ని ఆపాడు. "ప్రభూ! వెళ్ళి పోవద్దు," అని వినతి చేసాడు. "ఏడు దినాల్లో సామ్రాజ్య చక్రం కనిపిస్తుంది. నాలుగు ఖండాలకు, వాటి ప్రక్కనే వున్న రెండువేల ద్వీపాలకు నిన్ను సార్వభౌముడ్ని చేస్తుంది. కాబట్టి ఆగిపొండి," అని ప్రార్థించాడు. బోధిస త్వుడిలా సమాధానం ఇచ్చాడు: "సామ్రాజ్య చక్రం కనిపిస్తుందని నాకు తెలుసు. కాని నేను కాంక్షించేది సార్వభౌమత్వం కాదు. నేను బుధుడిని అవుతాను. ప్రపంచాన్నంతా ఆనంద మయం చేస్తాను." అలా సిద్ధారుడు అధికా రాన్ని ప్రపంచ సుఖాలను, రాజ్యాన్ని త్యాగం చేసాడు. బంధనాలన్నిటిని త్రెంచి వేసుకొ న్నాడు. ఇంటిని వదిలి వెళ్ళాడు. నిశ్శబ్ద నిశీధంలోకి జారుకొన్నాడు. వెంట రథసారధి చెన్నడు మాత్రమే ఉన్నాడు. సిద్ధారుడు తన నొక్కునొక్కుల జుట్టును కత్తిరించుకొన్నాడు. రాజ వస్త్రాలను వదిలి, అతి సామాన్యమైన నేల రంగు వస్త్రాన్ని ధరించాడు. గుర్రాన్నీ చెన్నడినీ ఇంటికి పంపించాడు. రాజకుమారుడు ప్రపంచంతో తెగతెంపులు చేసుకొన్నాడని శుద్ధోదన మహారాజుకు చెప్పాలని కోరాడు.

తదనంతరం సిద్ధారుడు భిక్షా పాత్ర చేతబట్టి రహదారి వెంట నడిచి వెళ్ళాడు. వేషం పేదదైనా ఆయన నడకలో రాజసం ఉట్టిపడుతున్నది. ఆయన కళ్ళు ఉత్సాహంతో మెరుస్తున్నాయి. శరీరంలో యావన సౌందర్యం తొణికిసలా డుతున్నది. ఆ పవిత్ర మూర్తి ఉన్నత ఆశయాలు, సత్య దీక్ష కాంతి వలయంగా తల చుటూ ప్రకాశిస్తున్నది.

దిన ఫలాలు

మంగళవారం -9-1-2018

మేషం: ఆర్థిక వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. భావోద్వేగాలు ఇబ్బంది కలిగిస్తాయి. వ్యాపార వ్యవహారాల్లో భాగస్వాముల సాయం అందుతుంది.తొందరపాటు పనికిరాదు.

వృషభం: ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జీవిత భాగస్వామి సహకారంతో ఓ పనిలో విజయం సాధిస్తారు. కొత్త ప్రాజెక్టుల విషయంలో వాయిదా వేసుకోవడం ఉత్తమం.

మిథునం: పెద్దల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. జీవిత భాగస్వామితో విభేదాలు.

కర్కాటకం: భావోద్వేగాలు ఇబ్బందికరంగా ఉంటాయి. కొత్త ప్రాజెక్టుల విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది.

సింహం: సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఉద్యోగులకు అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి.

కన్య: పెట్టుబడుల వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయి. ప్రియమైన వారితో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రయాణాల్లో ఇబ్బందులకు గురవుతారు. తొందరపాటు నిర్ణయాలు

తుల: సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. స్నేహితులతో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. సహేతుకమైన నిర్ణయాలతో ముందుకు సాగుతారు. కొత్త పరిచయాలు లభిస్తాయి.

వృశ్చికం: ఆర్థిక నిధులు అకస్మాత్తుగా వచ్చిపడతాయి. అతిథుల రాక అధికమవుతుంది. భాగస్వామిక వ్యాపారాలు అను కూలంగా ఉంటాయి. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారురు.

ధనస్సు: ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబంతో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. జీవిత భాగస్వామితో సంతోషంగా గడుపుతారు.

మకరం: అదనపు సంపాదన కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తారు. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. తగినంత విశ్రాంతి పొందుతారు.మహిళలకు ఓర్పు అవసరం.

కుంభం: బ్యాంకు వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. పని ఒత్తిడి అధికమవుతుంది. కుటుంబ సభ్యుల సహకారం అందుతుంది. మిత్రులకు శుభాకాంక్షలు అందజేస్తారు.

మీనం: వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. ఆర్థిక సమస్యలు నిర్మాణాత్మక ఆలోచన సామర్థ్యాన్ని నాశనం చేస్తాయి. వ్యక్తిగత విషయాల్లో గోప్యత పాటించాలి.

ఆరోగ్యం



పచ్చి బఠానీలను రెగ్యులర్‌గా తీసుకోండి..

పచ్చి బఠానీలను మనం అనేక రకాల కూరల్లో వేస్తుంటాం. ప్రధానంగా కూర్మా, ఉప్మా, బిర్యానీ తదితర వంటకాల్లో పచ్చి బఠానీలను బాగా వేస్తారు. దీంతో ఆయా వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే ఇవి కేవలం రుచిని మాత్రమే కాదు ఎన్నో పోషకాలను కూడా కలిగి ఉంటాయి. వీటిని మనం తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో శరీరానికి చక్కని పోషణ అందుతుంది. పలు అనారోగ్య సమస్యలు కూడా దూరమవుతాయి. ఈ క్రమంలోనే పచ్చి బఠానీలను తరచూ తీసుకుంటే వాటితో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. మలబద్దకంతో బాధపడేవారు పచ్చి బఠానీలను ఆకుకూరలు, కూరగాయలతో కలిపి కూరగా చేసుకుని తింటే విరేచనం సాఫీగా జరుగుతుంది.

2. వంద గ్రాముల పచ్చి బఠానీలు అరగడానికి సుమారు 3 గంటల సమయం పడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఇతర కూరగాయలతో కలిపి తీసుకుంటే ఆకలి త్వరగా వేయదు. బరువు కూడా పెరగకుండా ఉంటారు.

3. పచ్చి బఠానీల్లో విటమిన్ ఎ, బి1, బి2, సి లతోపాటు ఐరన్, కాల్షియం, పాస్ఫరస్‌లు సమృద్ధిగా లభిస్తాయి. కాబట్టి బఠానీలను ఉడికించి ముద్దలా చేసి ఎదుగుతున్న పిల్లలకు, బలహీనంగా ఉన్న వారికి ఇస్తే బలవర్ధక ఆహారాన్ని అందించిన వారమవుతాం.

4. వీటిలో క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే ఔషధ గుణాలు ఉన్నాయి. రోజుకు ఒక కప్పు మోతాదులో తీసుకుంటే క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని పరిశోధనల్లో తెలిసింది.

5. యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. దీని వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అల్జీమర్స్, ఆర్థరైటిస్, బ్రాంకైటిస్, ఆస్టియోపోరోసిస్, క్యాండిడా వంటి రోగాలకు ఇవి బాగా పనిచేస్తాయి. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి.

6. డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి పచ్చి బఠాణీలు చక్కని ఆహారం. వీటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో రక్తంలో గ్లూకోజ్ త్వరగా చేరదు.

చరిత్రలో జనవరి 9



ప్రవాస భారతీయుల దినోత్సవం. 1915 లో మహా త్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారత్‌కు తిరిగివచ్చిన ఈ తేదీని, 2003 నుండి ప్రభుత్వం అలా జరుపుతున్నది.

1934 : భారతీయ నేపథ్య గాయకుడు మహేంద్ర కపూర్ జననం (మ.2008).

1965 : భారతీయ సినిమా దర్శకురాలు, నటి మరియు కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ జననం.

1968 : వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు జిమ్మీ ఆడమ్స్ జననం.

1969 : మొదటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమము ప్రారంభమైనది.

1982 : భారత శాస్త్రవేత్త ల బృందం మొదటిసారి అంటార్కిటికా ను చేరింది.

1985 : ప్రముఖ తెలంగాణ జానపద గీత రచయిత, గాయకుడు మిట్టపల్లి సురేందర్ జననం.

2009 : ప్రపంచ తెలుగు సమాఖ్య 8వ ద్వైవార్షిక సమావేశాలు విజయవాడలో ప్రారంభమయ్యాయి.

1922 : నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడుహరగోవింద్ ఖురానా జననం (మ.2011). హరగోవింద్ ఖోరానా (9 జనవరి 1922– 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారతదేశములోని పంజాబ్ రాష్ట్రమునకు చెందిన రాయపూరు అను గ్రామములో జన్మించాడు. తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి. అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్ లో దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాలలో చదివాడు. పంజాబ్ విశ్వవిద్యాలయము, లాహోర్ నుండి 1943లో మరియు 1945లో పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వవిద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పట్టా పొందాడు. తదుపరి రెండు సంవత్సరములు స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్లో పరిశోధనలు సాగించాడు. 1951–52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయములో మాంసకృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధించిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడా లోని బ్రిటిష్ కొలంబియా (వ్యాంకూవర్) విశ్వవిద్యాలములో చేరాడు. అటు పిమ్మట 1960లో అమెరికా లోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలములో (మ్యాడిసన్) ఆచార్యునిగా చేరాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశాచుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయనశాస్త్ర ఆచార్యునిగా చేరాడు. 2007లో పదవీవిరమణ చేశాడు. అప్పటి నుండి గౌరవ ఆచార్యునిగా పరిశోధనలు సాగిస్తున్నాడు.

తిరుమల చరితామృతం

వీఐపీ దర్శనం రెండింతలు ఖరీదు

సారావ్యవే''నని చెప్పాడు భగవంతుడు. ఈ సంఘ టన జాగ్రత్తగా అర్థం చేసుకుంటే శ్రీని వాసుడు ఎవరి పక్షమో తెలుస్తోంది. ధనవంతుని పక్షమా/పేదవాని పక్షమా? రెండూ కాదన్నది అర్థమవుతుంది. భక్తుని పక్షం, ఎవరు భక్తి కలిగివుంటే వారి పక్షం. ఈ శాస్త్ర సూక్ష్మం తెలుసుకొంటే తిరుమలలో ఎలా దర్శనం అయింది అన్న బాధ ఉండదు. వచ్చిన చిక్కల్లా దర్శనంతోనే ఈ మధ్యకాలంలో లక్షలలో జనం రోజూ వస్తూండటంతో సావకాశంగా భగవంతుని సన్నిధానంలో నిలబడి తృప్తిగా చూసే అవకాశం లేకుండా పోయింది. మనకి అవకాశం లేదనే బాధకన్నా కొందరికి అటువంటి అవకాశం వుందన్న బాధ ఎక్కువ. ఎవ్వరికీ లేకపోతే చిక్కేలేదు. అందరికీ కులశేఖరపడి దాకా వెళ్లి స్వామి వారి దగ్గరగా కొంచెంసేపు స్థిమితంగా నిలబడి, వీలైతే కూర్చొని దర్శనం చేసుకోవాలని వుంటుంది. కాని ఈ రోజుల్లో జయవిజయుల్ని దాటి బంగారువాకిలి గుండా లోపలికి వెళ్లి కులశేఖరపడి దగ్గర వుండి దర్శనం చేసుకునే భాగ్యం చాలా కొద్దిమందికే ఉదయం సుప్రభాత సేవ టిక్కెట్లు కొన్నవారికీ, ఆ తర్వాత తోమాల సేవ టిక్కెట్లు కొన్నవారికీ, అటుతర్వాత అర్చన టిక్కెట్లు కొన్నవారికీ. ఇవికాక అభిషేకం, సహస్ర కలశాభిషేకం, అష్టదళపద్మసేవ, తిరుప్పావడ సేవలు చేసినవారికి మాత్రమే ఈ అవకాశం. అందులోనూ ముఖ్యంగా అభిషేకం, అర్చన, తోమాల, అష్టదళ పద్మసేవ చేసే వారికి, సేవ జరిగినప్పుడు స్వామివారి ఎదుట అరగంటో, ముప్పావుగంటో సేవ జరుగుతున్నప్పుడు. కూర్చొని చూసే అవకాశం ఉంది. అదే సహస్రకలశా భిషేకం, తిరుప్పావడ సేవాదారులు, అరగంటో, గంటో కూర్చున్నా అది బంగారువాకిలిలోనే కాని లోపలకాదు. కాని సేవ తర్వాత లోపలికి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొనే అవకాశం ఉంది. ఈ సేవలన్నీ ఆలయంలో నేరుగా మూలవరులకే. అది వరకు ఈ సేవ జరిగేప్పుడు భక్తులను బంగారువాకిలిలో గరుడాళ్వార్ దాకా కూర్చోపెట్టి చేసేవారు కనుక దాదాపు 250, 300 మందికి ఒక్కొక్క సేవలో పాల్గొనే అవకాశం ఉండేది. సామాన్యభక్తులకు సమయం చాలడంలేదని,



పోయిన సంవత్సరం నుండీ, ఈ సేవాదార్లను స్నపన మండపం శయన మండపంలో కూర్చోపెట్టి, సేవ జరిగేటప్పుడు బంగారువాకిలి దాకా లైను నడపడం (మహాలఘుదర్శనం) మొదలుపెట్టారు. దీనితో కూర్చొని సేవ చూసేవారి సంఖ్య ఒక్కో సేవకి 100 మందికి పరిమితం అయింది. అలా చేయడం వలన అదివరకు కూర్చొని చూసేవారు 150/200మంది తగ్గిపోయినా, లైనులో వచ్చిన దర్శనం చేసుకొనేవారు ఆ సమయంలో 2000 నుండి మూడువేల వరకూ పెరిగింది. భక్తులను తేవడం కూర్చోబెట్టడం, దానికోసం లోపల లైన్ల బల్లలు, బారికేడ్లు, తాళ్లు అమర్చడంలో కాలంవృథా అవుతోందని వారంలో సగంరోజులు ఈ సేవలను కూడా సర్కారు సేవ చేసి, ధర్మదర్శనానికి సానుకూలం చేశారు. చాలాకాలం నుండి మధ్యాహ్నం అర్చన, సాయంకాలం తోమాలఅర్చన, సర్కారు సేవ చేసి ధర్మదర్శనం నడుపుతున్నారు.

ఐశ్వర్యారాయ్, రజనీకాంత్, టెండూల్కర్, వీళ్ల వి.ఐ.పి.లా?

ఈ ఆర్జిత సేవలు కాక ధర్మదర్శనం మొదలు పెట్టేముందు ఉదయం సాయంత్రం కొంతమంది ప్రముఖులకు ప్రత్యేకంగా దర్శనం ఏర్పాటుచేస్తారు. దీన్నే వి.ఐ.పి బ్రేకు దర్శనం అంటారు. సాధారణంగా దేశ పరిపాలకులు, కేంద్రం, రాష్ట్రంనుండి వచ్చేవారు – అంటే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, సీనియరు అధికారులు, జడ్జీలు, పార్లమెంటు, శాసనసభ సభ్యులు వంటి వారికి ఈ అవకాశం. వారుకాక కార్యనిర్వహ ణాధికారి – దేవస్థానానికి సహాయకారులుగా ఉండేవారికి, మఠాధిపతులు, పీఠాధిపతులు, వివిధ రకాల దేవస్థానాల అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలకు పెద్దమొత్తంలో విరాళాలు ఇచ్చిన దాతలకు ప్రత్యేక దర్శనభాగ్యం కల్గించే అవకాశం ఉంది. ఎలాచూసినా, ఇలా ప్రత్యేకంగా కులశేఖరపడి దాకా – అంటే స్వామివారి దగ్గర దాకా వెళ్లి దర్శనం చేసుకొనేవారు రోజుకు అన్నిసేవలు, ప్రత్యేక దర్శనాలతో సహా రెండువేలమంది దాకా ఉంటారు. వీరిని నియంత్రించడానికి సెలవుదినాల్లో, పర్వదినాల్లో పండుగ దినాల్లో యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక ఉదయం, సాయంత్రం కాకుండా ఒక్క ఉదయానికే బ్రేకు దర్శనం కుదించారు. ఇలా దర్శనానికి ప్రత్యేకంగా వచ్చే వారందరూ కూడా డబ్బు చెల్లించే దర్శనం చేసుకోవాలి. కనుక అధికారులు మాత్రమే కాదు, వీరందరూ కూడా ధనికుల కింద లెక్క అందులోనూ ఆర్జితసేవకు రుసుం చెల్లించేవారు. వి.ఐ.పి.లుగా వస్తే అసలుకి రెండింతలు రుసుము చెల్లించాలి.

శివసేన మాజీ కార్పోరేటర్ హత్య

ముంబై: ముంబైలోని కందివ్లిలో దుండగులు వీరంగం సృష్టించారు. నిన్న రాత్రి 11 గంటల సమయంలో శివసేన మాజీ కార్పొరేటర్ అశోక్ సావంత్ ఇంట్లోకి చొరబడిన దుండగులు..అతనిపై కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో అశోక్ సావంత్ మృతి చెందారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్న దుండగుల కోసం గాలింపు కొనసాగిస్తున్నారు.

అంబటి హౌస్ అరెస్ట్



గుంటూరు : వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అంబటి రాంబాబును సోమవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వృద్ధాప్య పెన్షన్ల విషయంలో జన్మభూమి కమిటీలు చేస్తోన్న అక్రమాలను బయటపెట్టేందుకు సిద్ధమైన ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో పెన్షన్ల జారీలో అక్రమాలపై టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విసిరిన సవాలును స్వీకరించిన అంబటి.. ఈ మేరకు చర్చకోసం బయలుదేరగా.. అనుమతి లేదంటూ పోలీసులు అరెస్టు చేశారు. అంబటి హౌస్ అరెస్ట్ సందర్భంగా గుంటూరులో భారీ ఎత్తున పోలీసులను మోహరింపజేశారు.దమ్ముంటే చర్చకు రండి : "పెన్షన్లలో అక్రమాల విషయమై ఓ టీవీ చర్చా కార్యక్రమంలో నేను చేసిన ఆరోపణలు తప్పని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. ఈ విషయంలో ఎలాంటి చర్చకైనా సిద్ధమని సవాలు విసిరారు. నేను కూడా సిద్ధమేనని చెప్పాను. సోమవారం ఉదయం 10 గంటలకు సత్తెనపల్లి సెంటర్‌లో చర్చ జరగాల్సిఉంది. కానీ నన్ను అక్కడికి వెళ్లనీయకుండా టీడీపీ ప్రభుత్వమే అడ్డుకుంది. హౌస్ అరెస్ట్ చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. అసలు పోలీసులను పురమాయించి అరెస్టులు చేయించేవాళ్లు అసలు సవాలెందుకు చేసినట్లు? ఇప్పటికైనా దమ్ముంటే చర్చకు రావాలి. పెన్షన్ల విషయంలో ప్రభుత్వ బండారం మొత్తం బయటపెడతా" అని రాంబాబు అన్నారు.

శ్రీవారి సేవలో రతన్‌టాటా

తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ పారిశ్రామిక వేత్త, టాటా ట్రస్టు ఛైర్మన్ రతన్ టాటా దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో రతన్‌టాటాతో పాటు టాటా గ్రూపు సంస్థల ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని స్వామివారి సేవలో పాల్గొన్నారు. వీరికి తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు స్వాగతం పలికి శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయ్‌సాయిరెడ్డి కూడా ఉన్నారు.



బీజేపీ నేతకు చెప్పుల దండతో స్వాగతం



భోపాల్ : ఓ బీజేపీ నేతకు తీవ్ర అవమానం జరిగింది. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయనకు అనూహ్యంగా బూట్ల దండ వేసి స్వాగతం పలికారు. దీంతో అప్పటి వరకు హుషారుగా ప్రచారంలో పాల్గొన్న ఆయన ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అనంతరం అది వారి కోపం మాత్రమేనని, తనసుంచి వారు ఏదో కోరుకుంటున్నారని, అందుకే తమ అసంతృప్తిని అలా వ్యక్తం చేశారని అన్నారు. తానెప్పుడూ వారి బిడ్డనేనని, వారి అవసరాలు తీర్చేందుకు మరింత బాగా పనిచేస్తానని అన్నారు.వివరాల్లోకి వెళితే.. మధ్య ప్రదేశ్‌లో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ధామ్‌నోడ్ అనే ప్రాంతంలో దినేశ్ శర్మ అనే బీజేపీ నేత ప్రచారానికి వెళ్లారు. ప్రతి ఇంటికీ ఓట్లు అడిగేందుకు వెళ్లాడు.

ఆ సమయంలో ఓ వ్యక్తి చెప్పులతో దండను తీసుకొచ్చి వేయబోయాడు. దీంతో ఆయన వాటిని పక్కకు పడేసేందుకు ప్రయత్నించారు. అయిన ప్పటికీ ఆ వ్యక్తి అంతే తన ప్రయత్నాన్ని కొనసాగించడంతో ఇక తప్పదని చెప్పుల దండ వేయించుకున్నాడు. అనంతరం ఆ దండ వేసిన వ్యక్తి మాట్లాడుతూ తమ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉందని, ఈ విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఆ విషయాన్ని అందరికీ తెలియజేసేందుకే తాను ఇలా చేశానని అన్నారు. ఇక దండ వేయించుకున్న బీజేపీ నేత దినేశ్ మాత్రం ఆ చర్యపట్ల తనకు ఎలాంటి కోపం లేదని అన్నారు. అయితే, ఈ సమస్యపై తాము మాట్లాడబోతున్నామని చెప్పారు.

దాడికి వెళ్తే ఎదురు దాడి

ఎక్సైజ్ అధికారులను చితకబాదిన జనం



బరంపురం: గంజా జిల్లాలో అక్రమంగా నడుస్తున్న నాటు సారా దుకాణాలపై దాడికి వెళ్లిన ఎక్సైజ్ స్క్వాడ్‌పై గ్రామస్తులు ఎదురు దాడి చేసి వారిని చితకబాదారు. అంతటితో ఆగకుండా వారిని విద్యుత్ స్తంభాలకు కట్టేసి వారి యూనిఫారాలు విప్పి నిప్పుపెట్టి కాల్చివేశారు. ఈ సంఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం రేపింది. గాయాలపాలైన ఎక్సైజ్ అధికారులకు తొలుత పత్రపూర్ సమితి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించిన అనంతరం ఎంకేసీజీ మెడికల్ కళాశాల ఆస్పత్రికి తరలించారు. పోలీసు అధికారులు అందించిన సమాచారం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని పత్రపూర్ సమితి, జరడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల మోసనిబడా గ్రామంలో కొద్ది రోజులుగా అక్రమ సారా దుకాణాలు నిర్వాహిస్తున్నారన్నక సమాచారం మేరకు ఎక్సైజ్ స్క్వాడ్ ఆదివారం తనిఖీ చేసేందుకు వెళ్లారు. ఆ సమయంలో ఎక్సైజ్ స్క్వాడ్ అధికారులపై గ్రామస్తులు ముకుమ్మడిగా దాడికి దిగారు. అధికారుల యూనిఫాం విప్పేసి వారిని విద్యుత్ స్తంభాలకు కట్టి చితకబాదారు. ఆగ్రహించిన జనం విద్యుత్ అధికారుల యూనిఫాంలకు నిప్పుపెట్టి తగులబెట్టారు.

గ్రామంలో పోలీస్ బలగాలు

ఈ విషాద సంఘటనలో నలుగురు అధికారులతో పాటు 10 మంది సిబ్బంది గాయపడ్డారు. మరో వైపు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి పలువురు గ్రామస్తులను అదుపులోకి తీసుకున్నట్లు జరడ పోలీస్‌స్టేషన్ ఐఐసీ అధికారి చెప్పారు. ప్రస్తుతం మోసనిబడా గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామంలో అదనపు పోలీసు బలగాలు మోహరించి శాంతి భద్రతలు పరివేక్షిస్తున్నారు.

మరో నిత్య పెళ్లి కొడుకు

ఎనిమిది మందితో వివాహం
రూ.4.5 కోట్లు కాజేసిన వైనం

కోయంబత్తూరు: వరుసగా ఎనిమిది పెళ్లిళ్లు చేసుకుని ఆ భార్యలను రూ.4.5 కోట్ల మేర ముంచిన నిత్య పెళ్లికొడుకు ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులోని వెల్లలూరుకు చెందిన బి.పురుషోత్తమన్ (57), ఉషారాణి భార్యాభర్తలు. వీరికి 18 ఏళ్ల కుమార్తె ఉంది. ఉషారాణి చాలా ఏళ్ల క్రితమే మరణించింది. ఈ క్రమంలో కోయంబత్తూరులో పెళ్లి సంబంధాలు కుదిర్చే ఏజెన్సీని నిర్వహిస్తున్న మోహన్, వనజ కుమారితో పరిచయం పెంచుకున్న పురుషోత్తమన్, తన ప్రణాళికలను అమలు చేశాడు. విడాకులు తీసుకున్నవారు, వితంతువులను లక్ష్యంగా చేసుకుని వరుస పెట్టి ఎనిమిది మందిని పెళ్లిళ్లు చేసుకున్నాడు.చెన్నైకి చెందిన ఇందిరా గాంధీ (45) అనే లెక్చరర్‌ను మాయమాటలతో పెళ్లాడిన



పురుషోత్తమన్ ఆమెను పూర్తిగా తన మాయలో పడేశాడు. ఆమెకు చెన్నైలో ఉన్న ఇల్లును అమ్మేసి కోయంబత్తూరులో కొనుక్కుందామని చెప్పాడు. అతడి మాటలు నమ్మిన ఆమె ఇల్లు అమ్మగా వచ్చిన రూ. 1.5 కోట్లను పురుషోత్తమన్ చేతిలో పెట్టింది. డబ్బులు చేతిలో పడడమే ఆలస్యం.. పురుషోత్తమన్ మాయమయ్యాడు. బాధితురాలు ఇందిరా గాంధీ లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించడంతో పురుషోత్తమన్ నిజస్వరూపం బయటపడింది.

పోలీసుల విచారణలో బయటపడిన విషయాలు తెలిసి ఇందిరా గాంధీ విస్తుపోయింది. తనకంటే ముందు ముగ్గురిని, తన తర్వాత మరో నలుగురిని పెళ్లాడాడని తెలిసి అవాక్కయింది. తాను పెళ్లాడిన 8 మంది నుంచి మొత్తంగా రూ. 4.5 కోట్లను దండుకున్నట్టు తేలింది. కాగా, పురుషోత్తమన్‌పై ఇప్పటికే 18 మోసం కేసులు ఉండడం గమనార్హం. కాగా, బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

పందెం కడితే అరదండాలే

లంక గ్రామాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

అమరావతి: సంక్రాంతి దగ్గర పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని పల్లెలు పండుగ కోసం ముస్తాబవుతున్నాయి. గుంటూరు జిల్లాలో పందెంరాయుళ్లు కోళ్లను సిద్ధం చేస్తున్నారు. వారికి షాకిచ్చేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. కోళ్లకు కత్తి కడితే కటకటాల వెనక్కి పంపేందుకు రెడీగా ఉన్నారు. ఈ మేరకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గతంలో కోళ్ల పందేలు నిర్వహించిన, కోళ్లకు కత్తులు కట్టిన, పందేల నిర్వహణకు భూములు ఇచ్చిన వెయ్యిమందికిపైగా ఇప్పటికే నోటీసులు జారీ చేశారు.

అంతేకాదు, పోలీసులను గ్రామాలకు పంపి పందెం రాయుళ్ల వివరాలు సేకరిస్తుండడంతో వారి గుండెల్లో గుబులు మొదలైంది. పోలీసుల నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా అడుగు ముందుకు వేస్తే జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.



పందేల కోసం రైతులు తమ భూములను ఇవ్వవద్దని కోరుతున్నారు. భూములు అందుబాటులో లేకుంటే పందేల నిర్వహణ అసాధ్యమని, కాబట్టి ఎవరూ భూములు ఇవ్వవద్దని కోరారు.

ఉభయ గోదావరి జిల్లాల తర్వాత కోడి పందేలు ఎక్కువగా జరిగేది గుంటూరు జిల్లాలోనే కావడంతో ఈ జిల్లాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా లంక గ్రామాలపై ఓ కన్నేశారు. దీంతో రైతులు అప్రమత్తమయ్యారు. పందేలకు భూములిచ్చేందుకు ససేమిరా అంటున్నారు. పందెం కోళ్ల కొనుగోళ్లు కూడా తగ్గినట్టు తెలుస్తోంది.


రక్తమోడిన రహదారి

ప్రమాదంలో ఆరుగురు మృతి, 25మందికి తీవ్ర గాయాలు



గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో రహదారి రక్తమోడింది. కూలీ పనులకు వెళ్తోన్న వారితో ఉన్న ఓ వాహనం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. ధరూర్-గోనుపాడు రోడ్డులో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో దాదాపు ఆరుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో 25మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వారిలో పదిమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడం, అతి వేగంతోపాటు డ్రైవర్ నిద్రమత్తు కూడా ఈ ప్రమాదానికి కారణం అని పోలీసులు ప్రాథమికంగా చెబుతున్నారు.వీరంతా గద్వాల పత్తి జిన్నింగ్ మిల్లులో పనులు చేసుకుంటున్నారని, అక్కడి నుంచి తిరిగొస్తుండగా ఈ ప్రమాదానికి గురయ్యారని చెప్పారు. జిన్నింగ్ మిల్లు యజమానులే ఓ బొలేరో వాహనంలో 40మందిని నిర్లక్ష్యంగా ఎక్కించిన కారణంగానే ప్రాణనష్టం చోటు చేసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఘటన ప్రాంతంలో బాధిత కుటుంబాల హాహాకారాలు మిన్నంటాయి. తమకు కనీసం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో ఐదుగురు సజీవ దహనం



బెంగళూరు : ఓ బార్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ఐదుగురు సజీవదహనం అయ్యారు. బెంగళూరులోని కేఆర్ మార్కెట్ లోని కైలాష్ బార్ లో సోమవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. దట్టమైన పొగను గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొన్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు.

దుర్గగుడి ఈవోగా అనురాధ


విజయవాడ: రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వై.వి.అనురాధ దుర్గగుడి ఈవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె దుర్గగుడికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ వేద పండితులు, అర్చకస్వాములు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో వైదిక కమిటీ సభ్యులు ఆమెకు అమ్మవారి ఆశీస్సులు, లడ్డూ ప్రసాదం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ దేవస్థానంలో డిసెంబర్ 26వ తేదీ రాత్రి జరిగిన ప్రత్యేక పూజలపై విచారణ కొనసాగుతోందన్నారు. ఆ రోజు రాత్రి జరిగిన సంఘటనపై దేవాదాయశాఖ కూడా ముఖ్యమంత్రికి నివేదిక అందించినట్టు చెప్పారు. విచారణ సమయంలో ఆరోపణలు ఉన్నవారు ఉండకూడదు, ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు ఈవోగా బాధ్యతలు తీసుకున్నట్టు తెలిపారు. దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగుతాయని చెప్పారు. ఇంద్రకీలాద్రిపై స్మార్త ఆగమ విధానంలో పూజలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం పాతబస్తీ బ్రాహ్మణవీధిలోని దుర్గగుడి పరిపాలన కార్యాలయంలోని తన క్యాంప్ చాంబర్‌లో అదనపు ఈవోగా బాధ్యతలు చేపట్టారు.

13నుంచి రాష్ట్ర స్థాయి పడవ పోటీలు

విజయవాడ: నాగాయలంకలో ఈ నెల 13, 14 తేదీల్లో రాష్ట్రస్థాయిలో పడవల పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు తెలిపారు. ఆదివారం పోరంకి గంగూరు చాపల కుండీ సెంటర్‌లో ఉన్న రాష్ట్ర మత్స్యశాఖల అభివృద్ధి కార్యక్రమంలో కమిషనర్ రమాశంకర్ నాయక్‌ని కలిసి పోటీల పోస్టర్ విడుదల చేశారు. కమిషనర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఏటా నాగాయలంకలో నిర్వహించే వేళ పడవ పోటీలు చాలా ఉత్సాహ భరితంగా ఉంటాయని మత్స్యకారులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తామన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు తిరుమలశెట్టి మస్తాన్‌రావు, నాగిడి తాతారావు, లంకా శ్రీనివాస ప్రసాద్, వాటిపల్లి భిక్షం పాల్గొన్నారు.


అచ్చెన్న సాయం మరువలేనిది

కొనియాడిన నాయీ బ్రాహ్మణులు




కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో ఉన్న నాయీ బ్రాహ్మణులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి ఆదుకున్నారని నాయీబ్రాహ్మణుల అడ్వయిజర్ కమిటీ మెంబర్ సిహెచ్ శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు పట్నాన భాస్కరరావులు అన్నారు. వాట విలేకర్లుతో మాట్లా డుతూ సంతబొమ్మాళి మండలంలో రెండు గ్రూప్‌లకు, కోటబొమ్మాళి మండలంలో 10 నాయీబ్రాహ్మణ గ్రూపు లకు మొత్తంగా 65 లక్షల సబ్సిడీని విడుదల చేశారన్నారు. దీనిని మేము సంక్రాంతి కానుకగా భావిస్తున్నామనిచ దీనికి సంబందించిన చెక్కులను ఈనెల 11వ తేదీన స్వయంగా మంత్రి చేతులమీదుగా అందుకోబోతున్నామన్నారు. ఈ సబ్సిడీ రుణాలు వల్ల 138 కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ రుణాలు మంజూరు చేసినందుకు మంత్రి అచ్చెన్నా యుడుకు, ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడుకి, మంత్రి సోదరుడు కింజరాపు హరివరప్రసాద్‌కి నాయీబ్రాహ్మణు రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఈ రుణం మంజూరు చేసినందుకు బిసి కార్పొరేషన్ ఈడి శంకరరావుకు, ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, గోవిందరాజులకు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు ఎవిఎవిమూర్తి, స్థానిక ఎంపీడీఓలకు సాయీబ్రాహ్మణుల తరుపున వారు కృతజ్ఞతలు తెలిపారు.

కోర్టులో అగ్ని ప్రమాదం



ముంబై : ముంబైలో వరుస అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల వ్యవధిలోనే నాలుగు అగ్నిప్రమాదాలు జరగ్గా.. తాజాగా సోమవారం ఉదయం ముంబై సెషన్స్ కోర్టులో అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం 7.30 గంటల సమయంలో కోర్టులోని మూడో అంతస్తులో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. 5 ఫైరింజన్లతో మంటలను అదుపు చేసింది. అగ్నిప్రమాదానికి పలు దస్త్రాలు కాలిపోయినట్లు తెలుస్తోంది. సినీవిస్తా స్టూడియోలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక టెక్నీషియన్ మృతి చెందిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 29న దక్షిణ ముంబైలోని కమలా మిల్స్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదానికి 14 మంది సజీవదహనమయ్యారు. జనవరి 3న మరోల్‌లోని మైమూన్ బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున లోయర్ పరేల్‌లోని శివశక్తి ఇండస్ట్రీయల్ స్టేట్ బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే.

ఉచిత పశు వైద్య శిబిరం



పశువులకు వైద్యం చేస్తున్న ఎ. రాంకుమార్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: పశువులకు డాక్టర్ సలహాతోనే మందులు వేయాలని ఏ మందు బడితే అ మందు వేయరాదని పశు వైద్యాధికారి డాక్టర్ ఎ. రాంకు మార్ అన్నారు. మండలంలోని లఖందిడ్డి పంచాయతీలో నిర్వహి స్తున్న జన్మభూమి గ్రామ సభల్లో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పశువులకు జబ్బుచేస్తే దగ్గరలో ఉన్న పశువైద్యశాలకు వెళ్ళి డాక్టర్ సలహాతో మందులు వేయాలన్నారు. అనంతరం పశువులకు వ్యాధి నిరోధిక టీకాలు వేశారు. అలాగే పశువుల్లో చూడి, కృత్రిమగర్భధారణ, సాధారణ వ్యాధులు పై పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర కర్రి అప్పలనాయుడు, పలువురు పశువుల రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



ఏక రూపదుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: మండలంలోని దంత గ్రామానికి చెందిన గొండు ప్రణతి 8వ జయంతి సందర్భంగా దంత, దాసరిపేట ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు అమె తల్లిదండ్రులు డాక్టర్ గొండు మురళి, చాందినిలు ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయుల కు విందుభోజనం ఏర్పాటు చేశారు. అలాగే గ్రామంలో ఉన్న చర్చికు 10 చాపలు పంపిణ్న చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ బివి భాస్కరనాయుడు, వి.క్రిష్ణరావు, ఎంపీటీసీ సి.హెచ్ తిరుపతి రావు, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఎస్. నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

చదరంగంలో శ్రీకాకుళం సత్తా చాటాలి

సిట్‌శ్రీ లిటైర్డ్ సి.ఇ.ఓ. సురంగి మోహనరావు
ఉత్సాహంగా శాంతినికేతన్ జూనియర్ కాలేజి ఫ్రీ ఎంట్రీ జిల్లా స్థాయి చెస్ పోటీలు



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: చెస్ క్రీడలో శ్రీకాకుళం జిల్లా సత్తాను జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి వరకూ చాటాలని సెట్‌శ్రీ రిటైర్డ్ సిఇఓ, శాంతినికేతన్ జూనియర్ కాలేజి కరస్పాండెంట్ సురంగి మోహనరావు ఆకాంక్షిం చారు. శ్రీకాకుళం నగరంలోని గొంటివీధి జంక్షన్‌లోగల స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీలో శాంతినికేతన్ జూనియర్ కాలేజి (గోనపాలెం- శ్రీకాకుళం) సంస్థ సహకారంతో ఉచిత ప్రవేశ నగదు బహుమతుల జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పలువురు ఫిడే రేటింగ్ క్రీడాకారులతో పాటు వర్ధమాన, సీనియర్, మహిళా క్రీడాకారులు 50 మంది ఉత్సాహంగా పాల్గొని 5 రౌండ్లపాటు జరిగిన పోటీలలో ఆసక్తిగా పోటీపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిది సురంగి మోహనరావు మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధావుల క్రీడ అని అలాంటి క్రీడలో జిల్లా చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని చెస్ క్రీడను నేర్చుకోవడం, పోటీలలో రాణిస్తుండటం గొప్ప విషయమని అన్నారు. చెస్ క్రీడతో తెలివితేటలు పెరుగుతాయన్నారు. స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ సంస్థ జిల్లాలో చదరంగం క్రీడ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుండటం, గడిచిన 8 సంవత్సరాలుగా 157 చెస్ టోర్నమెంట్లు ఇంతవరకూ నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సురంగి మోహనరావు విజేతలకు ట్రోఫీలను, నగదు, ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఇ ఎస్.మధుకర్, చెస్ కోచ్ భేరి చిన్నారావు, పలువురు తల్లితండ్రులు, చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

9 ఏళ్లకే 100 గుణకారాలు.... 'అసెంబ్లీ'లో ఛాలెంజ్ చేసి ...



మోగా: పంజాబ్‌లోని మోగాలో మూడవ తరగతి చదువుతున్న దిల్మీత్‌గర్గ్ బాల మేధావిగా పేరొందాడు. పప్పూగర్గ్, పూజాగర్గ్ దంపతుల కుమారుడు దిల్మీత్‌గర్గ్ హిందూ దేవతలైన శ్రీరాముడు, శ్రీ కృష్ణుడు, హనుమంతుడు, పరశురాముడు మొదలైన వారి చరిత్రల గురించి అవపోసన పట్టాడు. అలాగే సిక్కు గురువుల గురించి ఏది అడిగినా టక్కున చెప్పేస్తాడు. అలాగే 100 గుణకారాలు(Multiplication table)ను చెప్పగలడు. దీనిపై దిల్మీత్ స్కూలు అసెంబ్లీలో ఛాలెంజ్ చేసి విజయం సాధించాడు. గణితంలోని చిక్కు ప్రశ్నలకు కూడా దిల్మీత్ టక్కున సమాధానం చెబుతాడు. క్రీడల్లోనూ దిల్మీత్ ప్రతిభ కనబరిచి అనేక బహుమతులు గెలుచుకున్నాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం సిటీ

14న గ్రీవెన్స్ రద్దు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ప్రతి సోమవారం ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించేందుకు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాలు ఈ నెల 14వ తేదీ పండగ కావడంతో రద్దు చేస్తున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు మళ్లీ 22 తేదీన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు

అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు



చంద్రన్న కానుకలు అందజేస్తున్న గణబాబు, ఎంవీవీఎస్ మూర్తి

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యులు పి గణబాబు అన్నారు .ఈ మేరకు ఆయన 42 వార్డు కరాసాలో జరిగిన జన్మభూమి - మా వూరు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు . నియోజకవర్గంలో అభివృద్ధి దశల వారీగా ముందుకు సాగుతుందన్నారు పేదలకు పక్కా ఇల్లు నిర్మాణం ,కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం ఆయన మాట్లాడారు .మహిళా ఆశయ సాధనకు స్వర్గీయ ఎన్టీ రామారావు చేసిన పథకాలు మనం మరువలేమన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలువురు గర్భిణులకు సీమంతాలు జరిపించారు. . కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు నగర కార్యదర్శి మండల వాసుదేవ వాటి కార్యదర్శి బలభద్రరాజు శరత్ చంద్రన్ బాబు, తదితరులు పాల్గొన్నారు

అలరించిన వినోద విందు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక పౌరగ్రంథాలయంలో జరిగిన ప్రత్యేక వినోదాల విందులో ప్రదర్శించిన ప్రోగ్రెస్ రిపోర్టు, సైకిల్ పోయింది, వాస్తుంది, నీట్ నెస్ నాగ్రేట్ నెస్, సోలాపూర్ దుప్పట్లు గొడ్డలి, జపాన్ మందు, హోటల్ వంటి స్కిట్లు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, పాటలు, నృత్యాలు జరిగాయి వ్యాఖ్యాతగా జి.వి.త్రినాథ్ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కోరుకొండ రంగారావు, కుమారి, రవీంద్ర, భాస్కరాచారి, ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో హాస్యాభిమానులు పాల్గొన్నారు.

పీఎఫ్ బకాయిలు చెల్లింపు



తగరపువలస, న్యూస్‌లీడర్ : చిట్టివలస జ్యూట్ మిల్‌లో మృతిచెందిన కార్మికుల పీఎఫ్ బకాయిలు వారికుటుంబ సభ్యుల అకౌంట్లలో జమచేసినట్టు పీఎఫ్ బోర్డు మెంబర్లు తెలిపారు. మృతిచెందిన 216మంది కార్మికులకు సంబంధించి పీఎఫ్ సొమ్ము రూ.73.60.941 లక్షలు చెల్లింపు జరిగినట్టు తెలిపారు. అలాగే రిటైర్ అయిన కార్మికులకు కూడా త్వరలోనే పీఎఫ్ చెల్లింపు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎఫ్ ట్రస్టు బోర్డు మెంబర్లు సీహెచ్. ధర్మారెడ్డి, పూసర్ల నర్సింగరావు, ఎస్.సూరిబాబు, కార్మిక నాయకుడు డి. అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో సంక్రాంతి సంబరాలు



జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 15వ వార్డులో గల దొండపర్తిలో జరిగిన జన్మ భూమి కార్యక్రమంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భోగి మంటలు, సంక్రాంతి పిండివంటలు, రంగవల్లులు, గంగిరెద్దుల నృత్యాలతో సంబరాలు అంబరాన్నితాకాయి. వంటల పోటీలు, రంగవల్లుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. విజేతలకు ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్‌కుమార్ బహుమతులు అందజేసారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేసారు. ఈ కార్యక్రమంలో చుక్కాల లక్ష్మికి ఎమ్మెల్యే చంద్ర బీమా 2లక్షల చెక్కు అందజేసారు. ఈ కార్యక్రమలో అల్లూరి సత్యనారా యణరెడ్డి, లక్ష్మి, శివప్రసాద్‌లతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రీ క్వార్టర్స్‌కు సౌత్‌జోన్ వర్సిటీ జట్టు



విజేతగా నిలిచిన ఆంధ్రయూనివర్సిటీ జట్టు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పోర్ట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో అమ్రిత విశ్వవిద్యాపీఠం(తమిళనాడు) , విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంపై 10 పరుగులతో విజయం సాధించింది. అమ్రిత వర్సిటీ 20 ఓవర్లలో 99 పరుగులు చేయగా విక్రమ సింహపురి వర్సిటీ 16.4 ఓవర్లలో 89 పరుగులకు ఆలౌట్ అయ్యింది. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(గుంటూరు), భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు జరిగిన మ్యాచ్‌లో భారత్ ఇనిస్టిట్యూట్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేసింది. విజ్ఞాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 107 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మ్యాచ్ చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగింది.ఆంధ్రవిశ్వవిద్యాలయం కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయంపై 105 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. ఏయూ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. అన్వర్ 33 బంతుల్లో 51 పరుగులు చేశారు. యుఏవి వర్మ 34 బంతుల్లో 53 పరుగులు చేసి, బౌలింగ్‌లో సైతం నాలుగు ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు తీసారు. ఏయూ జట్టు క్రీడాకారుడు తేజస్వి నాలుగు ఓవర్లకు 16 పరుగులిచ్చి మూడు వికెట్లు రాబట్టారు. పిఇఎస్ యూనివర్సిటీ(తమిళనాడు), డాక్టర్ ఎంజిఆర్ యూనివర్సిటీ(తమిళనాడు) మధ్య జరిగిన మ్యాచ్‌లో పిఇఎస్ వర్సిటీ విజయం సాధించింది. 25 ఓవర్లలో పిఇఎస్ 8 వికెట్లు కోల్పోయి 218 భారీ స్కోర్ చేసింది. డాక్టర్ ఎం.జి.ఆర్ యూనివర్సిటీ కేవలం 11.4 ఓవర్లలో 35 పరుగులకు ఆలౌట్ అయ్యింది.తుముకుర్ యూనివర్సిటీ(తుముకూర్), మౌలానా అజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంకు మధ్య జరిగిన మ్యాచ్‌లో తుముకూరు యూనివర్సిటీ 19.5 ఓవర్లలో 129 పరుగులకు ఆలౌట్‌కాగా, మౌలానా అజాద్ జాతీయ ఉర్దూ వర్సిటీ 16.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసింది. ఎనిమిది వికెట్లతో విజయం సాధించింది.

ప్రత్యేక హోదా సాధనకు సహకరించాలి

జేడీయూ నేత శరద్‌యాదవ్

గాజువాక, న్యూస్‌లీడర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు పార్లమెంట్‌లో సహకరించాలని జెడియు నేత శరద్‌యాదవ్‌కు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర విన్నవించారు. నగరానికి విచ్చేసిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేంద్ర ఈ మేరకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో చేస్తున్న పోరాటాలను వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. విభజన కారణంగా రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని అనష్టాన్ని కొంతైనా పూడ్చాలంటే ప్రత్యేక హోదాతోనే సాధ్యమన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రసభలో ప్రవేశ పెడ్తున్న బిల్లులకు సహరించాల్సిందిగా అయనను కోరారు. జెడియు నేతను కలిసిన వారిలో పి శ్రీహరిరాజు, హేమంత్, అనిల్, విశాల్ తదితరులున్నారు.



శరద్‌యాదవ్‌ను కలిసిన నాగేంద్ర, తదితరులు

ఆర్థికేతర సమస్యలు తక్షణం పరిష్కరించాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి,న్యూస్‌లీడర్ : సంపద ఎంత ముఖ్యమో సమాజంలో సఖ్యత, ఐక్యత కూడా అంతే ముఖ్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం తన నివాసం నుంచి జన్మభూమి-మావూరు, నీరు-ప్రగతి కార్యక్రమాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సఖ్యతతో, సమష్టిగా కృషిచేస్తే సాధించలేనిది లేదని ఆయన అన్నారు. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం గురించి చైతన్యపరచాలని, కలిసివుంటే కలిగే లబ్ధి ప్రజలకు వివరించాలని కోరారు. రైతు సాధికార సంస్థకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. "ఉన్న జలవనరులను సద్వినియోగం చేసుకోవాలి, తక్కువ నీటితో ఎక్కువ వ్యవసాయం జరగాలి, అంతర్జాతీయ స్థాయిలో అత్యధిక ఉత్పాదకత సాధించాల"ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభించడం ఒక చరిత్ర అంటూ బ్రిటిష్ కాలంలో 1922లో 1000ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించగా,ప్రస్తుతం దీని ద్వారా 25వేల ఎకరాలకు నీరు ఇస్తున్నామన్నారు. ఈ పాడి పరిశ్రమ ద్వారా రాబడి ప్రస్తుతం ఉన్న రూ.60వేల కోట్లనుంచి 2022 నాటికి రూ.లక్ష కోట్లకు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. పండ్లతోటల సాగు విస్తీర్ణం పెరగాలి, ఉద్యాన రంగం ద్వారా రాబడి 18శాతం నుంచి 30 శాతానికి పెంచాలి అని ముఖ్యమం త్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అటు రైతులకు,ఇటు వినియోగదారులకు ప్రయోజనం కలిగించేందుకే రైతు బజార్ల వ్యవస్థను తెచ్చిన విషయం గుర్తుచేశారు. తల్లి-బిడ్డ ఆరోగ్య సంరక్షణకే సామూహిక సీమంతాలు, బేబీ షోలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సరైన పోషకాహారం అందించి తల్లి-బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడా లన్నారు. జన్మభూమిలో ఆర్థికేతర ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిం చాలని,ఆర్థిక ఫిర్యాదులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు సి.కుటుంబరావు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ఛైర్మన్ సాయిబాబు, వ్యవసాయం అనుబంధ రంగాలు గ్రామీణాభివృద్ధి,రియల్ టైం గవర్నెన్స్, ప్రణాళికా శాఖల అధికారులు రాజశేఖర్, హరి జవహర్ లాల్,రాంశంకర్ నాయక్, సోమశేఖర్, మురళీ, రామాంజనేయులు,అహ్మద్ బాబు,సంజయ్ గుప్తా, జన్మభూమి నోడల్ అధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనధికార స్పీడ్ బ్రేకర్లు, ఫ్లెక్సీలు తొలగింపు



స్పీడ్ బ్రేకర్‌ను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : అనధికారంగా నిర్మించిన స్పీడ్బ్రేకర్లను జీవీఎంసీ జోన్ 4 టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం తొలగించారు .ఈ మేరకు శాంతినగర్ స్థానిక జీవీఎంసీ 42 వార్డులో ఓ పాఠశాల సిబ్బంది అనధికారికంగా నిర్మించిన స్పీడ్ బ్రేకర్లను టౌన్ప్లాన్ సిబ్బంది ఎట్టకేలకు తొలగించారు. ఇటీవల లీడర్ కథనంతో వచ్చిన కథనం ప్రకారం నేపథ్యంలో ఈ స్పీడు బ్రేకర్ ను తొలగించారు . ఈ తొలగింపు ప్రక్రియలో పాఠశాల సిబ్బంధి మరియు టౌన్ప్లాన్ సిబ్బంది కి మధ్య కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది .ట్రాఫిక్కు అధికముగా ఉండి వాహనాలు రాకపోకలు వున్న ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు కావాలన్నా టౌన్ పని సిబ్బందిత శాఖల అనుమతితో ఈ స్పీడ్ బ్రేకర్లు ఏర్పరచుకోవచ్చని పాల్గొన్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్ దివ్య అన్నారు .ఈ తొలగింపు లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఛైర్మన్ ప్రసాద్ మరియు సిబ్బంది ఉన్నారు .

అనధికారిక ఫ్లెక్సీల తొలగింపు



జోన్ 4 జీవీఎంసీ సిబ్బంది సోమవారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు .ఎయిర్పోర్ట్ ,శాంతి నగర్ , ఎన్ ఏ డీ కొత్త రోడ్డు జంక్షన్ , మర్రిపాలెంతదితర ప్రాంతాల్లో అనధికారికంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు . సంబందిత శాఖ అనుమతు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ దివ్య అన్నారు .ఈ తొలగింపు లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఛైర్మన్ ప్రసాద్ మరియు సిబ్బంది ఉన్నారు .

పోటీతత్వానికి క్రీడలు దోహదపడతాయి

అగనంపూడి, న్యూస్‌లీడర్ అంతర్జాతీయ యువజన ఉత్సవాలు, సంక్రాంతి సంబరాలు సందర్భంగా యంగ్‌యూత్ వారు క్రికెట్ ట్రోఫీ నిర్వహించి తద్వారా వచ్చే విరాళాలు కొంత బహుమతులు ఇవ్వగా మిగిలిన సొమ్మును అనాధి పిల్లలను ఆదుకొనే మంచి సంకల్పంతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ నెల రెండు నుండి మొదలైన ఈ ట్రోఫీలో మొత్తం 24 టీమ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి "మెజిక్ బోయిస్‌కి ముఖ్య అతిధి సిలిపెట్ల జీఎం సీఎల్‌డబ్ల్యు అధ్యక్షులు జి నగేష్ చేతుల మీదుగా విన్నర్ విజేతగా ఎన్నికైన 15000 రూపాయలు నగదును, ద్వితీయ బహుమతి ఏడు వేల రూపా యల నగదు మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా జి. నగేష్ మాట్లాడుతూ యువతకు పోటీ తత్వానికి, ఉత్తేజానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని మంచి సంకల్పంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సీపీ నాయకుల యల్లపు ప్రసాద్, వై. పూర్ణనంద శర్మ, టీడీపీ నాయకులు నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు దుల్ల రామనాయుదు, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, బలిరెడ్డి శ్రీను, రవి, నాని, లోకేశ్ సక్క నాయుదు తదితరులు పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మద్దిలపాలెంలోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను అవిష్కరించారు.సీమాంధ్ర బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ నూతన క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలు అంతా ఐక్యతతో వుండాల్సిన అవసరం వుందన్నారు.తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు మెరుగుమాల శ్రీదేవి మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి వారి సంక్షేమమే ధ్యేయంగా సంఘం పనిచేస్తోందన్నారు.భవిష్యత్‌లో మరెన్ని కార్యక్రమాలు చేయడానికి రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి మొల్లి రమణబాబు, విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడు వియ్యపు సన్యాసిరావు, విశాఖ తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి డి సునందాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు కాలేపు శ్రీదేవి, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎం.లత, బీసీ నేతలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో బతికే వారికి అండగా ఉంటా

ఏసీపీ కింజారపు ప్రభాకర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కింజారపు ప్రభాకర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వయం ఉపాధితో బ్రతికే అసంఘటిత రంగ కార్మికులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని ట్రాఫిక్ సహాయ పోలీస్ కమిషనర్ కింజారపు ప్రభాకర్ అన్నారు. విశాఖపట్నం మైక్ అండ్ లైటింగ్, డెకరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కంచరపాలెం మెయిన్ రోడ్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌండ్, లైటింగ్, డెకరేషన్ కార్మికులతో పాటు, మోటార్ రిపేర్ కార్మికులు, వివిధ కళాకారులు స్వయం ఉపాధితో బతుకుతున్నారని వారికి పోలీస్ సిబ్బంది ఇబ్బందులు లేకుండా చూడడానికి ఉన్నత స్థాయిలో చర్చిస్తానని హామీ ఇచ్చారు పరిధులకూ లోబడి వారు ప్రవర్తించాలని అన్నారు. చట్టపరిధిలో నిబంధనలు తెలుసుకొని సభ్యుల సంక్షేమానికి పాటు పడాలని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు పల్లా అప్పా రావు, సన్ మూర్తి, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, కైలాష్, కార్య దర్శి రమణ, సోమేశ్, లతీష్, ఆళ్ళ అప్పారావు, శ్రీను, రాము పాల్గొన్నారు.

గురువు కృష్ణ సేవలు మరువలేనివి



కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ లోని ఢిల్లీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటేటివ్ సంచాలకులు జి. కృష్ణ సేవలు ఎన్నటికీ గుర్తుండిపోతాయని ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు అన్నారు. ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన జి.కృష్ణ గత నాలుగు దశాబ్దాలుగా ఎంతో మందిని ఉన్నత స్థాయి ఉద్యోగాలకు తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏ.యూ లోని అంబేద్కర్ అసెంబ్లీ హాలులో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహనరావు మాట్లాడుతూ ఢిల్లీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటేటివ్ కుటుంబంలో తాను ఒక సభ్యునిగా పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ ఆఫ్ సెంట్రల్ టాక్స్ డా.కె.వి మోహరావు మాట్లాడుతూ తపన పట్టుదల ఉంటే ఏ పనినైనా చేపట్టవచ్చని మాస్టారు ద్వారా తెలుసుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్, సి.యస్.రావు, గోపా షంజయ్, తదితరులు పాల్గొన్నారు.

పోలమాంబ ఆలయంలో మైక్యూర్ ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న మైక్యూర్ వైద్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరానికి చెందిన మైక్యూర్ ఆసుపత్రి వారి సహకారముతో సంగివలసలో గల శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో ఉచి త వైద్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. దీనికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్యసేవలను ఆలయ సిబ్బందితోపాటు విచ్చేసిన సుమారు 145 మంది భకులతో పాటు స్థానికులు అందుకున్నారు , ఇందులో భాగంగా బీపీ, మధుమేహ నిర్ధారణ పరీక్షలను చేసి తగు ఆరోగ్య సలహాలను అందించారు. ప్రస్తుత జీవన శైలిని పరిగణించుకొని ప్రతి ఒక్కరూ మూడు నెల ఒకసారి ఈ తరహా వైద్య పరీక్షలను చేయించుకోవాలని ఆలయ ఈఓ. పి. శేఖరబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మైక్యూర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బిగ్ బజార్‌లో సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ద్వారకానగర్‌లో గల బిగ్‌బజార్‌లో సంక్రాంతి సంబరాలను మళయాళ చిత్ర పరిశ్రమకు చెందిన హీరోయిన్ రిదాపనాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిగ్‌బజార్ స్టోర్ మేనేజర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు వినియోగదారులు సరికొత్తగా జరుపుకోవాడంలో సహాయపడుతున్నామని తెలిపారు. సంబరాలలో భాగంగా పాటల పోటీలు, వినోద భరిత కార్యక్రమాలు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలతో పాటు బిగ్‌బజార్ ప్రత్యేక ఉత్పత్తుల ప్రదర్శనలు వుంటాయన్నారు.

మంచు దిబ్బలా మారిపోయిన దేశాలు



కెనడా,అమెరికాలో మైనస్ 50డిగ్రీల ఉష్ణోగ్రతలు

ఇల్లు వదిలేందుకు భయపడుతున్న ప్రజలు

అమెరికా:

అమెరికా, కెనడాలు గడ్డకట్టుకుపోతున్నాయి. ఎన్నడూ లేనంతగా ఉష్ణోగ్రతలు మైనస్ 50 డిగ్రీలకు పడిపోయాయి. 'బాంబ్' మంచు తుపాను తర్వాత ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. అమెరికా, కెనడాలు పూర్తిగా మంచుదుప్పటి కప్పేసుకున్నాయి. కనుచూపు మేరలో ఎటు చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా కెనడా ఉత్తర ప్రాంతంలో మైనస్ 50 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. బాంబ్ తుపాను ధాటికి అమెరికా వ్యాప్తంగా 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉష్ణోగ్రతలు మైనస్‌లలోకి పడిపోవడంతో ప్రజలు భయంతో అల్లాడిపోతున్నారు. బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఇక రవాణా వ్యవస్థ దాదాపు స్తంభించింది. శనివారం ఒక్కరోజే 2,250 విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. వేలాదిమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో పడిగాపులు కాస్తున్నారు.

రాష్ట్రపతి భవన్ చూసొద్దామా



ఢిల్లీ:

భారత ప్రథమ పౌరుడు రాష్ట్రపతి నివాసముండే నిలయం రాష్ట్రపతిభవన్. దేశరాజధానిలో ఉన్న ఈ అపురూప కట్టడాన్ని తిలకించేందుకు రావాలంటూ సాక్షాత్ రాష్ట్రపతే ఆహ్వానించారు. ఈ మేరకు ఫేస్‌బుక్, ట్విటర్‌లో పోస్టులు చేశారు. 'భారత గణతంత్రానికి నిదర్శనం ఈ నిలయం. ఇది ప్రతి ఒక్క భారతీయుడిది. రాష్ట్రపతిభవన్‌ను సందర్శించాలని ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నా. విచ్చేయండి.. సందర్శించండి'అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. కేవలం ఆహ్వానించడమే కాదు.. పర్యటకులను ఆకట్టుకునేలా రాష్ట్రపతి భవన్ వీడియోను షేర్ చేశారు. 43 సెకండ్ల నిడివి ఉన్న ఈ వీడియోలో భవనంలోని దర్బార్ హాల్, అశోకా హాల్ వంటి ప్రముఖ ప్రదేశాలను చూపించారు.రాష్ట్రపతి నిలయంలోని ప్రముఖ గదుల్లో ఒకటి ఈ దర్బార్ హాల్. సాధారణంగా ఇక్కడ కొత్తగా ఏర్పడే కేంద్ర ప్రభుత్వాల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరుగుతుంటాయి. భారత ప్రధాన న్యాయమూర్తి కూడా ఇక్కడే ప్రమాణం చేస్తారు. భారతరత్న లాంటి ప్రతిష్ఠాత్మక అవార్డులను ఈ హాల్‌లోనే ప్రదానం చేస్తారు. ఇక విదేశీ ప్రతినిధులు భారత పర్యటనకు వచ్చినప్పుడు వారి పరిచయ కార్యక్రమాలను అశోకా హాల్‌లో నిర్వహిస్తుంటారు.ఏటా వేల సంఖ్యలో పర్యటకులు ఈ నిలయాన్ని సందర్శిస్తుంటారు. విదేశీ పర్యటకులు కూడా వస్తుంటారు. ఈ భవన సందర్శనకు 8ఏళ్ల పైబడిన వారికి రూ.50 చొప్పున ప్రవేశ రుసుము తీసుకుంటారు.

పాక్ వ్యతిరేకంగా వాషింగ్టన్‌లో భారతీయుల నిరసన

వాషింగ్టన్ :



పాకిస్థాన్ చెప్పుల దొంగ అంటూ వాషింగ్టన్‌లో భారత ఎన్నారైలతో పాటు బలూచిస్థాన్‌కు చెందిన కొందరూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లోని పాకిస్థాన్ దౌత్య కార్యాలయం ఎదుట చెప్పులను ఉంచారు. చప్పల్ చోర్ పాకిస్థాన్ అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. కుల్‌భూషణ్ జాదవ్ తల్లి అవంతి, భార్య చేతన్‌కుల్ పట్ల పాకిస్థాన్ మానవత్వంతో ప్రవర్తించలేదని ఎన్నారైలు వాపోయారు. పాకిస్థాన్ తెలివితక్కువ తనంతో ఆలోచిస్తుందన్నారు. అప్పటికైనా పాక్ వక్రబుద్ధిని అర్థం చేసుకోవాలని సూచించారు. గూఢచర్యం ఆరోపణలపై పాకిస్థాన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నౌకదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్(47)ను గతేడాది డిసెంబర్ నెలలో ఆయన తల్లి అవంతి, భార్య చేతన్‌కుల్ కలిసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చేతన్‌కుల్ వేసుకున్న షూను విడిపించి.. జాదవ్‌ను కలిపించారు. మళ్లీ తిరిగి వచ్చేటప్పుడు ఆమె చెప్పులతో కనిపించారు. దీనిపై పలువురు పాకిస్థాన్‌పై విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్ చెప్పుల దొంగ అంటూ విమర్శలు వెలువెత్తిన విషయం తెలిసిందే.

విన్యూర్ ఆరోగ్యానికి హామీ

ప్రవేశపెట్టిన అపోలో మ్యూనిచ్

విశాఖపట్నం న్యూస్‌లీడర్:

అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ తమ ఖాతాదారుల కోసం విప్లవాత్మకమైన " హెల్త్ వాలెట్" పేరిట ప్రవేశపెట్టిన ఒక నూతన శ్రేణి " విన్యూర్" . ఈ హెల్త్ వాలెట్ ఖాతాదారుల ప్రస్తుత అవసరాలకు వారి హాస్పిటల్ ఖర్చులను చెల్లించటం మాత్రమే కాదు. భీమా పాలసీలు కవర్ చేయని ఓపిడి ఖర్చులు చెల్లించటం, తదపరి కూడా వారి పాలసీ కొనసాగించుటకు సహకరిస్తుంది. విభిన్నమైన మరియు వినూత్నమైన ఆరోగ్యవాలెట్ పధకం ఒక " రిజర్వు" ప్రయోజనంతో వస్తోంది. ఇది పేరుకు తగినట్లుగా స్వీచ్ చిక్తిత మందులు కొనుగోలు, టీకాలు దంత ఖర్చులు, రోగ నిర్ధారణ పరీక్షలు, కళ్లజోడు, కాంటాక్ట్ అద్దాలు, వైద్య ఉపకరణములు అంటే బ్లడ్ ప్రెషర్ మరియు సుగర్ మానిటర్లు, ఆక్సీ మీటర్లు, ప్రోస్తెటిక్స్ వంటింది. మెడికల్ ప్రాక్టీషనర్, ఫిజియోథెరపిస్ట్, డైటీషియన్ వగైరా కన్సల్టేషన్ వంటి జేబు వెలుపలి ఖర్చులకు రిజర్వు కిట్టి సృష్టించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో , అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ సీఈఓ సౌత్ సెంట్రల్, సూరజ్ మిశ్రా పలు అంశాలను వివరించారు. మారుతున్న జీవన శైలితో భారతీయుల ఆరోగ్య అవసరాలు కూడా వేగంగా పెరగడంతో , ఆర్యోగ భీమా రంగాలకు ఈ పథకం అత్యవసరమని తాము నమ్ముతున్నట్టు చెప్పారు. భారతీయ ఆరోగ్య భీమా వినియోగదారులకు అనువుగా బీమారంగంలో వినూత్న మార్పులు అవసరమని భావించి.

ఒక కొత్త శ్రేణిలో హెల్త్ వాలెట్ పేరిట ప్రవేశపెట్టామన్నారు. హెల్త్ వాలెట్ రాబోయే తరాలకు రూపకల్పన చేయబడి వారి సంపూర్ణ ఆర్యోగ అవసరాలకు మరియు ఆర్థిక అవసరాలకు మరియు చేయూత నిస్తుందన్నారు. ఈ హెల్త్ వాలెట్ ఓపిడి నుండి హాస్పిటలైజేషన్ అత్యవసర పరిస్థితలకు అదకునే ఒక ప్రణాళికతో మరియు రేపటి మీకోసం డబ్బు సంపాదన సమకూర్చినప్పుడు ఈ పథకం సంపూర్ణ విజయమైనట్లు చెప్పవచ్చును. మా విలక్షణమైన పథకం ద్వారా భారీ మార్పును తీసుకురావచుమని మరియు భారతదేశాన్ని ఒక ఆరోగ్య విశ్వసనీయదేశంగా రూపొందించే ప్రయత్నాలు సాగిస్తామని మేము గట్టిగా విశ్వసిస్తున్నామని చెప్పారు. పాలసీ దారులు హాస్పిటలైజేషన్ 10 రోజులుకు పైబడి నిరంతరంగా వుంటే రూ 10000/- చెల్లిస్తారు. ఇది పాలసీ సంవత్సరంలో అనారోగ్యం / ప్రమాదంనకు ఒక్కసారి మాత్రమే చెల్లించబడుతుందనాన్నారు. అత్యవసర చికిత్స కోసం రోగిని హాస్పిటల్‌కు తరలించాల్సి వస్తే రూ200/- లోబడి అంబులెన్స్ ఛార్జీలు చెల్లిస్తారని మిశ్రా చెప్పారు.

ఫేక్ న్యూస్ అవార్డులను వాయిదా వేసిన ట్రంప్

వాషింగ్టన్:



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫేక్‌న్యూస్ అవార్డులను జనవరి 17కు వాయిదా వేశారు. సోమవారం సాయంత్రం అత్యంత చెత్త మీడియా అవార్డులు ప్రకటిస్తానని ట్రంప్ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. నిజాయితీ లేకుండా, చెత్త రిపోర్టింగ్ చేస్తున్న మీడియా సంస్థలకు ఈ ఫేక్‌న్యూస్ అవార్డులు ఇస్తానని ట్రంప్ తెలిపారు. సోమవారం ప్రకటించాల్సిన ఫేక్‌న్యూస్ అవార్డులను జనవరి 17కు వాయిదా వేసినట్లు ట్రంప్ ట్వీట్ చేశారు. అత్యంత అవినీతి మీడియాకు ఈ అవార్డులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు ఇవ్వడం పట్ల ఉన్న ఆసక్తి, ప్రాధాన్యత అందరూ ఊహించేదానికంటే చాలా ఎక్కువ అని పేర్కొన్నారు.

అధ్యక్ష ఎన్నికల సమయం నుంచే ట్రంప్ తనకు వ్యతిరేకంగా ఉన్న మీడియా సంస్థలపై ఆగ్రహం వ్యక్తంచేస్తూనే ఉన్నారు. అప్పటి నుంచే ఫేక్‌న్యూస్ అనే పదం వాడుతూనే ఉన్నారు. ఫాక్స్ న్యూస్ మినహా వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్, సీఎన్ఎన్ తదితర మీడియాలపై ట్రంప్ గుర్రుగా ఉన్నారు. కావాలనే తనపై వ్యతిరేక కథనాలు ప్రచురిస్తున్నారని ఆరోపించారు. గత నవంబరులోనే ట్రంప్ 'ఫేక్‌న్యూస్ ట్రోఫీ' కోసం పోటీ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.

అవార్డ్ ఫంక్షన్‌లో హాలీవుడ్ నటీమణుల నిరసన





మేటి ప్రొడ్యూసర్ హార్వే వెయిన్‌స్టిన్‌పై వచ్చిన ఆరోపణలతో హాలీవుడ్‌లో యావత్ ఫిల్మ్ ఇండస్ట్రీ పలు నిరసనలు చేస్తున్న సంగతి తెలి సిందే. వెయిన్‌స్టిన్‌కు వ్యతిరేకంగా ట్విట్టర్‌లో మీ టూ ఉద్యమం కూడా వెల్లువెత్తింది. ఆ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసేందుకు ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన హీరోయిన్లు మరో కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ఉద్యమాన్ని తీవ్ర తరం చేసేందుకు టైమ్స్ అప్ ప్రాజెక్టు కోసం హీరోయిన్లు నిధులు కూడా సేకరిస్తు న్నారు. ఈ ప్రచారానికి మేటి హాలీవుడ్ హీరో యిన్లు నటాలీ పోర్ట్‌మాన్, రీస్ విదర్ స్పూన్, కేట్ బ్లాంచెట్, ఈవా లాంగో రియా, ఎమ్మా స్టోన్‌లు చేయూతనిస్తు న్నారు. అయితే రీసెంట్‌గా జరిగిన అవార్డు వేడుకలోను పలు అంశాలకి సంబంధించి హాలీవుడ్ నటీమణులు నిరసన చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా జరిగిన గోల్డెన్ గ్లోబ్ అవార్డుల వేడుకలో ఒకరిద్దరు మినహా నటీమణు లందరు నలుపు రంగు వస్త్రాలు ధరించి నిరసన తెలియజేశారు. అంతేకాకుండా వారికి మద్దతుగా నటులు కూడా సమాన పారితోషికం గురించి చెప్పే 50-50 అని రాసి ఉన్న బ్యాడ్జిలను కూడా ధరించారు. సీనియర్ నటీమణులు మెరిల్ స్ట్రీప్, ఓప్రా విన్‌ఫ్రే, ఆష్లీ జడ్ వంటి వారు యువ నటీమణులకు మార్గదర్శం చేశారు. తామంతా ఒకటే అనేలా చాటి చెప్పడానికి హీరో, హీరోయిన్స్ గ్రూఫ్ ఫోటోలు దిగారు. నిర్మాత హార్వే వీన్‌స్టెయిన్ లైంగిక వేధింపుల ఘటన, నటులతో సమానంగా పారితోషికం, గుర్తింపు లేకపోవడం వంటి అంశాలకు సంబంధించిన అంశాలపై అవార్డులు గెల్చుకున్న నటీమణులు కూడా తమ ప్రసంగాల్లో ప్రస్తావించడం ఇక్కడ గమనరం. ఏదేమైన అవార్డు వేడుకలలో రకరకాల రంగుల బట్టలతో మెరిసే అందాల భామలు ఇలా వినూత్న నిరసన తెలియజేయడం చర్చనీయాంశంగా మారింది.

మెదడు వైఫైలానే పనిచేస్తుంది!

లండన్:



మానవ మెదడు వైఫై వ్యవస్థలానే పనిచేస్తుందని తాజా పరిశోధనలో తేలింది. చూపుల సాయంతో ఎప్పటికప్పుడు ఎదుటివారి నుంచి సమాచారం సేకరిస్తుందని వెలుగులోకి వచ్చింది. గట్టి నమ్మకాలు ఏర్పడటానికి ఈ సమాచారమే మూలమని బయటపడింది. బ్రిటన్‌లోని షెఫీల్డ్ వర్సిటీ నిపుణులు డిగ్బీ టాటమ్ నేతృత్వంలో నిపుణులు ఈ పరిశోధన చేపట్టారు. ఇతరులతో సంభాషించే విధానంపై వారు దృష్టి కేంద్రీకరించారు. 'ఎదుటివారితో మాట్లాడేటప్పుడు వారి భావోద్వేగాలు, ఆసక్తులను మనం ఇట్టే గుర్తుపడుతుంటాం. దీనికి మెదళ్ల మధ్యలో అనుసంధానాలే కారణం. వీటిని అంతర అనుసంధానాలుగా పిలవొచ్చు'అని టాటమ్ వివరించారు. ఈ సమాచార వేగాన్ని కాంతి ప్రసారంతో పోల్చొచ్చని తెలిపారు.

9న ఢిల్లీలో అంతర్జాతీయ మీడియా సదస్సు

అమరావతి:



రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక మైలురాళ్ళు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి తెలిపేందుకు ఈ నెల 9న ఢిల్లీలో 'అంతర్జాతీయ మీడియా సదస్సు' నిర్వహిస్తున్నట్లు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) ప్రకటించింది. 2036 నాటికి అమరావతి మీడియా నగరంలో ప్రత్యక్షంగా 60,000 ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపింది. సినిమా, టీవీ, యానిమేషన్/వీఎఫ్ఎక్స్/ గేమింగ్/డిజిటల్ యాడ్-సామాజిక మాధ్యమాలు, టెలికాం రంగాలు ఈ మీడియా నగరానికి నాలుగు స్తంభాలుగా ఉంటాయని వివరించింది. మీడియా నగరంలో తెలుగు సినీ పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా మార్చడం ... యానిమేషన్/వీఎఫ్ఎక్స్/గేమింగ్ రంగంలో 10-15 శాతం వాటా సాధించడం, ఈ-స్పోర్ట్స్ ప్రోగ్రామింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఆతిథ్యమివ్వడం, తెలుగు, స్థానిక సంస్కృతి వరవతి పెంచడం, టెలికాం సర్వీసు, ఐఎస్‌పీ, సీడీఎన్ ప్రొవైడర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ ప్రొవైడర్లు, నెట్‌వర్క్, ఐటీ వెండర్ల కార్యాలయాల ఏర్పాటు, మీడియా విశ్వవిద్యాలయాలు, నైపుణ్య సంస్థలు, మీడియా ఆధారిత సమీకృత బిజినెస్ పార్కు స్థాపనకు ప్రాధాన్యం ఉంటుంది. తొలి దశలో 20-30 ఎకరాల్లో అత్యాధునిక సాంకేతికత కలిగిన స్టూడియో ఏర్పాటుకు కేటాయించబోతున్నారు.

పోర్న్ చూసేందుకు ఎంత మంది ఎగబడ్డారో తెలుసా?



లండన్ :

సాధారణంగా పార్లమెంటు అంటే ప్రజల జీవితాలకోసం మార్గదర్శకాలను రూపొందించే గొప్ప వేదిక. మొత్తం దేశం నడవడిక ఇక్కడ నుంచే రూపొందిస్తారు. ఇట్టి పార్లమెంటులో మంచి ప్రవర్తన, నడవడికను కలిగిన వ్యక్తులుండాలని అంటారు. అయితే, బ్రిటన్ పార్లమెంటు(హౌజ్ ఆఫ్ పార్లమెంట్)కు సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు తెలిశాయి. ఆ పార్లమెంటులో ఉన్న కంప్యూటర్ల నుంచి తమకు అశ్లీల వెబ్‌సైట్‌లు యాక్సెస్ ఇవ్వాలని దాదాపు 24,473 విన్నపాలు వచ్చినట్లు బ్రిటన్ ప్రెస్ అసోసియేషన్ వెల్లడించింది.

ఫ్రీడమ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ (ఎఫ్ఓఐ) పేరిట బ్రిటన్ ప్రెస్ అసోసియేషన్ ఈ సమాచారం సేకరించింది. గత ఏడాది (2017) జూన్ నుంచి డిసెంబర్ వరకు అశ్లీల వెబ్‌సైట్‌లు యాక్సెస్ ఇవ్వాలని రోజుకు 160 రిక్వెస్ట్‌లు వచ్చినట్లు తెలిపింది. వెస్ట్‌మినిస్టర్‌లో ఇప్పటికే పలువురిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయాలపై ప్రధాని థెరిసా మే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ కారణంతోనే ఆమె స్నేహితుడైనా క్షమించకుండా మంత్రి డామియన్ గ్రీన్‌ను గత ఏడాది తొలగించారు. ఆయన కంప్యూటర్లలో అశ్లీల వీడియోలు లభించినప్పటికీ పోలీసులను తప్పుదారి పట్టించారని ఆరోపణలు రావడంతో ఆయన్ను తొలగించారు. అయితే, తాజాగా వెల్లడైన సమాచారం ప్రకారం చాలామంది ప్రభుత్వ పెద్దలు తమ కంప్యూటర్ల నుంచి అశ్లీల వీడియోల కోసం రిక్వెస్ట్‌లు పంపిస్తున్నట్లు తెలిసింది.

అక్షయపాత్ర వంటశాలలకు శంకుస్థాపన



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రుచికరమైన భోజనం సరఫరా చేస్తున్న అక్షయ పాత్ర సంస్థకు సంబంధించిన వంటశాలను ఇక్కడి ఆనందపురం మండలం గంభీరం ఐఐఎం రోడ్డులో నిర్మించేందుకు గాను సోమవారం శంకుస్థాపన జరిగింది. పోలియో రిసెర్చ్ & సర్జికల్ ఫౌండేషన్ ఎండీ డా॥. సుంకర వెంకట ఆదినారాయణ స్థల దానం చేయగా, నిర్మాణానికి అవసరమైన నిధులను దివిస్ ల్యాబ్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా కేటాయించింది.అలాగే అవసరమైన వంట సామగ్రిని కూడా సమకూర్చింది.

ఈ అధునిక వంట శాలలో బియ్యం కడిగే యంత్రం, ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ, కూరగయాలు తరిగేందుకు అత్యంత సమర్థవంతమైన యంత్రం, గోదాము, గంటలకు 10వేల కిలోల బియ్యం వండే సామర్థ్యం గల ఆవిరి యంత్రం ఉంటాయి. అక్షయ పాత్ర ఫౌండేషన్ " విశాఖపట్నం నందు దాదాపు 25000 మంది విద్యార్థులకు ప్రతి రోజూ మధ్యాహ్న భోజనం అందిస్తోంది.సుమారు 7.5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యంత అధునికంగా సాంకేతిక సౌకర్యాలతో నిర్మితం కానున్న సెంట్రలైజడ్ కిచెన్ నిర్మాణానికి భూమిపూజ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో పండితుల



వేదమంత్రాల నడుమ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు సత్య గౌర చంద్ర దాస్, దివిస్ డైరెక్టర్ డి.మధుసూదనరావు,ప్రేమ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఎస్. ఆదినారాయణ,ఎంపీ కంభం పాటి హరిబాబు, ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్,డీఈఓ బి.లింగేశ్వర రెడ్డి, సర్పంచ్ బోయి అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఏ హాల్లో ఏ సినిమా





వీ మ్యాక్స్-1		ఒక్క క్షణం
వీ మ్యాక్స్-2		AMAZON ADVENTURE
వీ మ్యాక్స్-3		సారథి
లీలామహల్	(2562480)	శ్రీచిలుకూరి బాలాజీ
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	హలో
శరత్	(2747151)	------
జగదాంబ	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
రమాదేవి	(2564796)	AMAZON ADVENTURE
శారద	(2564796)	THE LAST KEY
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం
కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	గృహం
వెంకటేశ్వర	(2565566)	ది లాస్ట్ కి
గోకుల్	(2562482)	నీ ప్రేమే నా ప్రాణం
పరమేశ్వరి	(2558186)	మెంటల్ మదిలో...
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	హలో
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	ఒక్క క్షణం
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	ది లాస్ట్ కి
నరసింహ	(2520974)	నీ ప్రేమ నా ప్రాణం
శ్రీ నరసింహ	(2520974)	2 కంట్రీస్
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		సారథి
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకన్య స్క్రీన్	(2517976)	2 కంట్రీస్
శ్రీకన్య హెవెన్		AMAZON ADVENTURE
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మికాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		ఒక్క క్షణం
బాలాజీ స్క్రీన్ 2		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 3		హలో

అనకాపల్లి

షిర్డిసాయి	(324333)	సీత
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		ఒక్క క్షణం
సత్యనారాయణ		హలో
సత్యనారాయణ స్క్రీన్ 2		మళ్ళీరావా..
వెంకటేశ్వర (రామకృష్ణ)		ప్రాజెక్ట్
రామచంద్ర		2 కంట్రీస్

వెంకీ సినిమా మళ్లీ వెనక్కి



వెంకటేష్ నుంచి ఓ సినిమా వచ్చి చాన్నాళ్లయింది. ఈమధ్యే తేజ దర్శకత్వంలో కొత్త సినిమా లాంఛ్ చేశాడు. అయితే ఆ సినిమా కూడా ఇప్పుడు లేట్ అవుతోంది. లెక్కప్రకారం ఈ వారంలోనే వెంకీ–తేజ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవ్వాలి. కానీ మరో నెల రోజులు వాయిదా పడింది. ఈ విషయాన్ని దర్శకుడు తేజ స్వయంగా ప్రకటించాడు. వెంకీతో చేయాల్సిన సినిమాను ఫిబ్రవరి నుంచి మొదలుపెడతానంటున్నాడు. వెంకీ సినిమాకు సంబంధించి స్క్రీన్ ప్లేతో పాటు వెుుత్తం సిద్ధంగా ఉంది. అంతా ఓకే అనుకున్న టైమ్ లో ఎన్టీఆర్ బయోపిక్ అడ్డొచ్చిపడింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బయోపిక్ కు సంబంధించి టీజర్ రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యాడు బాలయ్య. వెంటనే దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని తేజను ఆదేశించాడు. దాంతో ఆఘమేఘాల మీద టీజర్ షూటింగ్ కోసం కాన్సెప్ట్ తయారుచేయడంతో పాటు ఏర్పాట్లు కూడా చేయాల్సి వచ్చింది. దీంతో వెంకీ సినిమా ఆలస్యమైంది. జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీజర్ విడుదల చేయబోతున్నారు. దీనికి సంబంధించి బాలయ్యపై 2రోజుల పాటు షూటింగ్ నిర్వహించారు. ఈ పనులన్నీ పూర్తయిన తర్వాత అప్పుడు వెంకీ సినిమాను స్టార్ట్ చేస్తానని ప్రకటించాడు తేజ.

కనకమహాలక్ష్మికి స్వర్ణహారం బహూకరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని కనకమహాలక్ష్మీ అమ్మవారికి తుమ్మిడి బ్రదర్స్ సంస్థ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వర్ణహారాన్ని కానుకగా అందజేసింది. తుమ్మిడి బ్రదర్స్ గ్రూప్ ఛైర్మన్ తుమ్మిడి రామ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం రూ. 1.30 లక్షల ఖర్చుతో తయారు చేయించిన 39 గ్రాముల స్వర్ణహారాన్ని అమ్మవారికి కానుకగా ఆలయ ఏఈవో వి.రాంబాబుకు అందించారు. కార్యక్రమంలో ఏఈవో సూర్యకుమారి, తుమ్మిడి శ్రీనివాసకుమార్‌లు పాల్గొన్నారు.

అక్షయతో రెడీ..



చూస్తుంటే.. 2018లో తెలుగు సినిమాలు తగ్గించాలని డిసైడ్ అయినట్టుంది రకుల్ ప్రీత్ సింగ్. గతేడాది మొత్తం తెలుగు సినిమాలకే కాల్షీట్లు ఇచ్చిన ఈ బ్యూటీ.. న్యూ ఇయర్ లో కోలీవుడ్ తో పాటు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. తమిళ్ లో సూర్య సరసన నటించబోతోంది రకుల్. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో రకుల్ ను హీరోయిన్ గా ప్రకటించారు. ఈ మూవీతో పాటు బాలీవుడ్ లో మరో మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఆలోచనలో ఉంది. హిందీలో సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా ఓ సినిమాను రిలీజ్ కు రెడీ చేసిన రకుల్.. త్వరలోనే అక్షయ్ కుమార్ సరసన నటించడానికి రెడీ అవుతోంది. సౌత్ హీరోయిన్లకు బ్రేక్ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు అక్షయ్. ఇప్పటికే కాజల్, అసిన్, శృతి హాసన్, తమన్న లాంటి హీరోయిన్లకు అవకాశమిచ్చిన ఈ హీరో.. ఇప్పుడు రకుల్ కు కూడా ఛాన్స్ ఇవ్వబోతున్నాడు.

రాజ్ తరుణ్ నష్టాలను తీరుస్తాడా?

కింగ్ నాగార్జున ఒకసారి అలోచించి స్కెచ్ వేశారంటే దాదాపు సినిమా హిట్టయినట్టే అనేలా చేస్తారు. సినిమా తెరకెక్కిన విధానం బట్టి సినిమా ఎంతవరకు హిట్ అవుతుంది అనే విషయాన్ని ముందే చెప్పగలరు. కానీ ఈసారి ఆయన ఆలోచనలకు విరుద్ధంగా హలో సినిమా దారుణమైన రిజల్ట్‌ని చూపించింది. ఆ సినిమా నిర్మాత నాగార్జునకు గాని అలాగే పంపిణీదారులు ఏ మాత్రం ప్రాఫిట్స్‌ను అందించలేకపోయాయి. ఎక్కువగా పంపిణీదారులే నష్టాలను చూడాల్సివచ్చింది. అయితే నాగార్జున రంగుల రాట్నం సినిమా రేట్స్ ను తగ్గించి ఎక్కువ నష్టపోయిన పంపిణీదారులకు రిలీజ్ చేసుకోమన్నాడట. ఎందుకంటే వారి ప్రొడక్షన్ లోనే ఆ సినిమా తెరకెక్కింది. అయితే అఖిల్ సినిమా రేట్ కొంచెం ఎక్కువని అందరికి తెలిసిందే.

కన్నుల పండువగా గోస్వామి రథయాత్ర

అంబరాన్నంటిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబరాలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: జిల్లా పరిషత్ ప్రధాన కూడలిలో ఉన్న శ్రీ కృష్ణ చైతన్య మఠం వ్యవస్థాపకులు శ్రీమద్ త్రిదండి స్వామి భక్తి వైభవ్ పూరీ గోస్వామి మహారాజ్ వారి రథయాత్ర నయన మనోహరంగా జరిగింది. మాసోత్సవాలు, త్రిదండి గోస్వామివారి 105వ జయంతోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం లక్ష తులసి పుష్పార్చన ఘనంగా జరిగాయి. అనంతరం గోస్వామి తులాభారం భక్తుల ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. అనంతరం జిల్లా పరిషత్ కృష్ణ మందిరం నుంచి కలెక్టరేట్, కోస్టల్ బ్యాటరీ, ఆర్కే బీచ్ మీదుగా సబ్‌మెరైన్ వరకు స్వామి వారి రథయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఊరేగింపులో సాధువులు, కర్మచారికులు, ఇతర ఆధ్యాత్మిక సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో కోలాటం, తప్పిటగుళ్లు, సాముగరిడీ, వివిధ జానపద కళారూపాలతో కన్నులపండువగా జరిగింది. కార్యక్రమంలో శ్రీమాన్ భాష్యం శ్రీనివాసాచార్యులు, ఆచార్యులు రాజేష్ ప్రభు, సౌరబ్ ప్రభు, నీల మాధవదాసు, ఎన్నేటి శ్రీనివాసరావు, వియ్యపు చిన్నారావులతోపాటు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తరాది భామగా రాజశేఖర్ కూతురు



సీనియర్ హీరో రాజశేఖర్.. మాజీ హీరోయిన్ జీవితల కూతురు శివాని సినిమా ఎంట్రీ ఖాయమని ముందే తెలిసిపోయింది. ఈ చిన్నది సినిమాల్లో సత్తా చాటేందుకు ఫిక్స్ అవగా.. ఇందుకు తల్లిదండ్రుల నుంచి సపోర్ట్ లభించింది. రీసెంట్ గా న్యూఇయర్ పార్టీ పెట్టి - ప్రముఖులను ఆహ్వానించి మరీ ఏర్పాట్లను తుది దశకు చేర్చినట్లు చెప్పారట రాజశేఖర్. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ పార్టీకి వచ్చి శివానిని ఆశీర్వదించిన సంగతి తెలిసిందే. అయితే.. శివాని ఎంట్రీ ఇవ్వబోయే సినిమా ఏదనే విషయంపై ఇప్పుడు క్లారిటీ వస్తోంది. బాలీవుడ్ మూవీ 2స్టేట్స్ ను తెలుగులో రీమేక్ చేయనుండగా.. ఏడాదిగా మంచి ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తోన్న రాజశేఖర్ అండ్ టీం.. ఈ ప్రాజెక్టుకు ఒప్పుకున్నారని.. ఇప్పటికే శివానితో అగ్రిమెంట్స్ కూడా పూర్తయ్యాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ మూవీని తెలుగు ఆడియన్స్ కు తగినట్లుగా మార్చగా.. తెలుగు వెర్షన్ లో హీరో తెలుగు అబ్బాయిగా కనిపించనున్నాడట. హీరోయిన్ శివాని నార్త్ ఇండియన్ భామగా కనిపించనుందని తెలుస్తోంది. మొదట తమళనాడు వాసిగా చూపించాలని భావించగా.. ఈ కథ ప్రకారం హీరో–హీరోయిన్లు రెండు విభిన్న సంస్కృతులు కలిగిఉండాలి. అందుకే హీరోయిన్ పాత్రను నార్త్ ఇండియన్ గా ఫిక్స్ చేశారట. అలా ఉత్తరాది భామగా టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోంది శివాని.

'గ్యాంగ్' గేమ్ షురూ...



సంక్రాంతి సినిమాల పందెం ఎల్లుండి నుంచి మొదలు కానుంది. అత్యధిక స్క్రీన్స్ తో పవన్ కళ్యాణ్ అజ్ఞాతవాసి దీనికి వెల్కం చెబుతుండగా 12న బాలకృష్ణ జైసింహ - సూర్య గ్యాంగ్ దీన్ని పతాక స్థాయికి తీసుకెళ్లబోతున్నాయి. అది అక్కడితో ఆగక ఒక్క రోజు గ్యాప్ తర్వాత రాజ్ తరుణ్ రంగుల రాట్నం తో క్లైమాక్స్ కు చేరుకుంటుంది. సూర్య గత రెండు రోజుల నుంచి హైదరాబాద్ లోనే మకాం వేసి మీడియాకు పూర్తిగా అందుబాటులో ఉంటున్నాడు. ఒరిజినల్ వెర్షన్ తమిళ్ ను కాదని మరీ ఇక్కడ తిష్ట వేయడానికి కారణం పోటీని తట్టుకోవాలి అంటే ప్రమోషన్ మామూలుగా ఉంటే సరిపోదని గుర్తించడమే. అక్కడ కూడా పోటీ తీవ్రంగా ఉంది కాని సూర్య సినిమాకే బజ్ ఎక్కువగా ఉంది. అందుకే ఫోకస్ ఇక్కడ పెంచే ఉద్దేశంతో యువి సంస్థ చాలా ప్లాన్డ్ గా ముందుకు వెళ్తోంది. ఒకేవారంలో నాలుగు సినిమాలు వస్తున్నాయి కాబట్టి సహజంగానే థియేటర్ల సమస్య వస్తుంది. పైగా పవన్ - బాలయ్య లోకల్ స్టార్ హీరోస్ కాబట్టి స్క్రీన్స్ తక్కువగా ఉండే బిసి సెంటర్స్ లో వాటి కోసం ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇది ముందే గుర్తించిన యువి సంస్థ దానికి తగ్గ ఏర్పాట్లలో భాగంగా గ్యాంగ్ కు కనీసం 300 థియేటర్లు దక్కేలా ప్లాన్ చేసుకుని ముందుగానే వాటిని గుర్తించి అగ్రిమెంట్లు కూడా చేసుకుంటున్నట్టు టాక్. అయితే ఇదంతా ఉన్నట్టుండి జరుగుతున్న వ్యవహారం కాదు. పోటీ అనివార్యం అని నెల క్రిందటే తెలిసింది కాబట్టి అప్పటి నుంచే ప్రయత్నాల్లో ఉన్నారు. యువి ఆధీనంలో ఉండే వి సెల్యులాయిడ్ స్క్రీన్లు - గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ కింద ఉండే థియేటర్లు ఎక్కువగా గ్యాంగ్ కోసం వచ్చేలా సెట్ చేసుకుంటున్నట్టు ట్రేడ్ టాక్.

ఆరోగ్యానికి నడకే అమృతం

స్వాతీ కృష్ణా రెడ్డి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దశపల్ల హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్వాతీ ప్రొమోటర్స్ ఛైర్మన్,స్వాతి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో నే ఉందని ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఒక గంట సేపు ఆయన నడవాలని పేర్కొన్నారు. అందరికీ నడక మీద అవగాహన తెచ్చే విధంగా వకర్ల్స్ క్లబ్స్ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైజాగ్ రీజియన్ ప్రెసిడెంట్ %ఈజీ%. పెద సోములు, సెక్రటరీ రాంజీ పాల్గొన్నారు.

జన్మభూమి సభలపై లోకేశ్‌కు వివరించిన జగదీష్



మంత్రి లోకేష్‌ను కలిసిన నాగజగదీష్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: జిల్లాలో జరుగుతున్న జన్మభూమి సభల నిర్వాహణపై ఐటీ, పంచాయతీరాజ్‌శాఖల మంత్రి నారా లోకేష్ సంతృప్తి వ్యక్తం చేశారని టీడీపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు తెలిపారు. ఆదివారం ఏజెన్సీలో అనంతగిరి మండలంలో జరిగిన 5కె రన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖ పోర్టు అతిథిగృహంలో లోకేష్‌ను కలిసి జిల్లాలో జరుగుతున్న జన్మభూమి తీరును జగదీష్ వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల చినరాజప్ప, బండారు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

చోడవరం, న్యూస్‌లీడర్: మండలంలోని గోవాడ సుగర్సు క్వార్టర్స్‌లో నివాస ముంటున్న కణితి సుజాత (22) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. తీవ్ర అనారోగ్యం కారణంగా తట్టుకోలేక శనివారం రాత్రి పురుగుల మందు సేవించింది. దీంతో కుటుంబీకులు వెంటనే ప్రథమ చికిత్సలు చేయించి మెరుగైన చికిత్సకు విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈమె తండ్రి కోటేశ్వరరావు గోవాడ సుగర్స్‌లో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. ఈమెకు తల్లి ప్రకాశమ్మ, అన్నయ్య మణికంఠ ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి : ఎమ్మెల్యే



సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
జన్మభూమి సభలు పేద ప్రజలకు పరిష్కార వేదికని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సోమవారం పూడిమడకరోడ్డు రామాలయంవద్ద 29, 30, 31, 32 వార్డులకు సంబంధించి జన్మభూమి సభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జన్మభూమిలో ఇచ్చిన ప్రతీ అర్జీకి పరిష్కారమార్గం ఉంటుందని దీనికి ప్రతీ ఒక్కరూ గమనించాల్సి ఉంటుందన్నారు. విద్య, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంది సీఎం చంద్రబాబు అని ఇందులో భాగంగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ వైద్యాలయానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు సేవలు అందుతు న్నాయన్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి మీరంతా మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి పట్టణంలో వ్యక్తిగత గృహనిర్మాణాలకు వచ్చిన దరఖాస్తుల కంటే అదనంగానే ఇళ్లు ఉన్నాయని, అర్హులైన వారు ఎవరైన ఉంటే ఇంటికి దరఖాస్తును జన్మభూమిలో ఇవ్వాలని ఆయన కోరారు. ఇదేవిధంగా అర్బన్ హౌసింగ్ స్కీంలో కొప్పాకలో మరో 1088 ఇళ్లను నిర్మిస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10500 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. పూడిమడకరోడ్డులో అధ్వానంగా ఉన్న డ్రైనేజీ నిర్మాణానికి 2కోట్ల80లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి ఇక్కడ ఉన్న సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. సమస్యల్లేని పట్టణంగా అనకాపల్లి పట్టణాన్ని తీర్చిదిద్దడమే తన ప్రథమ ధ్యేయమని ఎమ్మెల్యే పీలా అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ, ఈఈ ఉదయ్‌కుమార్, టీపీఆర్వో రజని, అర్బన్‌జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, డాక్టర్ కె.విష్ణుమూర్తి, సత్యవతి, కొణతాల రత్నకు మారి, కొణతాల వెంకటరావు, ఎస్వీ గణేష్‌కుమార్, బొగ్గారపు రామారావు, మళ్ల అచ్చియ్య, బొడ్డేడ దేవయ్య, ఎస్కే ఖాదర్, జి.శంకర్, వి.సతీష్, బొడ్డేడ వెంకట్, బొడ్డేడ సత్యనా రాయణ, నూరే సతీష్ పాల్గొన్నారు.

మాడుగులలో.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి రేషన్‌కార్డులు, పింఛన్లు లేనివారిని గుర్తించి వారి సమస్యలు తీర్చడానికే జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్సీ పప్పల చలపతరావు అన్నారు. సోమవారం ఉదయం వీరవల్లి అగ్రహారం, ముకుందపురం, గొటివాడ అగ్రహారం, పోతనపూడి అగ్రహారం గ్రామాలలో మండల స్పెషలాఫీసర్ కె.శైలజ, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీరవల్లి అగ్రహారం గ్రామంలో ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పాల్గొని ప్రజల సమస్యలకు స్పందించి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, జాతీయ గీతాలు, నృత్యాలు, పలు రకాల దేశ నాయకుల విచిత్ర వేషధారణల ప్రదర్శనలు చూసి విద్యార్థులను ఎమ్మెల్సీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, సీడీసీ ఛైర్మన్ మజ్జి తాతబాబు, సర్పంచ్ షేక్‌బీబీ, ఎంపీటీసీ కోరుకొండ వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ దాడి నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు పాచిల నాగేశ్వరరావుతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కశింకోటలో.. మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో ఐదవ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి సోమవారం ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 37వేలు కొత్త పింఛన్లు, 25వేలు కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశామన్నారు. జిల్లాలో 300 శ్మశానవాటికలకు రూ.10లక్షల చొప్పున మంజూరు చేశామని, అవి ఇంకా పూర్తి కాలేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ గీతాదేవి, ఆర్డీవో ఎంవీ సూర్యకళ, ఎంపీపీ పంచదార్ల లక్ష్మీ, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, కాయల మురళీ, సర్పంచ్ చెవ్వేటి గోవిందమ్మ, మలసాల రమణారావు, పంచదార్ల సూరిబాబు, మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, బుద్ద నాగజగదీష్, ఉగ్గిన రమణమూర్తి, నిమ్మదల త్రినాధరావు, కమ్మిటిశెట్టి నర్సింగరావు, అర్ధంకి సతీష్, ఎంపీటీసీ చెవ్వేటి నాగమణి, గుత్తా ప్రభాకర్ ఛౌదరి పాల్గొన్నారు.

ఎలమంచిలిలో.. అర్హులైన లబ్ధిదారులందరికి సంక్షేమ ఫలాలు అందించేందుకే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎలమంచిలి శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిదవ వార్డు తులసీనగర్‌లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ కొఠారు సాంబ, మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, నోడల్ అధికారి డాక్టర్ భాస్కరరాజు, కౌన్సిలర్లు బోదెపు ఆదిశేషు, మళ్ల శైలజ, బి.చంద్రరావు, పదాల సూరిబాబు, మళ్ల కొండబాబు, పిట్టా శ్రీను, పందూరి శ్రీను, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో.. అర్హత ప్రతీ ఒక్కరికి వచ్చే ఉగాదికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ఈవోపీఆర్డీ పీఎస్‌కుమార్ అన్నారు. సోమవారం వేంపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలందరికి అనేక పథకాలు అందిస్తుందన్నారు. వీటిని ప్రతీ ఒక్కరు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య, వైస్ ఎంపీపీ వై.రమణ, మండల సలహాదారు బాబ్జీ రాజు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎస్కే బాబా, ఐసీడీఎస్ సిబ్బంది అప రంజిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మునగపాకలో.. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మునగపాక మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ ప్రసాదారావు అన్నారు. మండలంలోని గణపర్తి, చూచుకొండ గ్రామాల్లో సోమవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆడారి మంజు, ఎంపీడీవో డి.శాంతలక్ష్మి, తహసీల్దార్ జి.రాంబాబు, సర్పంచ్ పెంటకోట నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ పెంటకోట అప్పలనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

తుమ్మపాలలో.. వ్యవసాయ యాంత్రీకరణపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో బీవీ రమణ అన్నారు మండలంలోని దిబ్బపాలెం, ఊదేరు, మెట్టపాలెం గ్రామాల్లో సోమవారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగువిధానంలో సరికొత్త మార్పులు తీసుకువచ్చిందని దీనివల్ల తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించేందుకు వీలుగా వ్యవసాయ యాంత్రీకరణ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంఈవో దివాకర్, సర్పంచ్ పీలా శంకరరావు, పశువైద్యాధికారి రాము, టీడీపీ నాయకులు బుద్ద మహేష్, నారపిన్ని అప్పారావు పాల్గొన్నారు.

కోటవురట్లలో.. పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని పాయకావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో బాగంగా సోమవారం మండలంలో టి.జగ్గంపేట, ఎండపల్లి, కోటవురట్లలో అధికారులు జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. టి. జగ్గంపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి అయ్యపురెడ్డి వరహాలమ్మ, సర్పంచ్ గవ్వా గోవిందరావు మండల సమన్వయ అధికారి శ్రీధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు



చంద్రన్న కానుకలను అందిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

సింహాచలం బయలుదేరిన అప్పన్న భక్తులు



కాలినడకన బయలుదేరిన అప్పన్న భక్తులు

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక, వాడ్రాపల్లి తదితర గ్రామాలకు చెందిన సుమారు 22 మంది అప్పన్న భక్తులు సోమవారం సింహాచలం కాలినడక బయలుదేరి వెళ్లారు. వీరంతా సింహాద్రి అప్పన్నస్వామివారి మాలలు ధరించారు. దీంతో వీరంతా గ్రామంలో మేళ తాళాలతో సింహాద్రి అప్పన్న విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సింహాచలం కాలినడకన బయలుదేరి వెళ్లారు. వీరికి పలువురు భక్తులు స్వాగతం పలికారు.

పాడిరైతులకు బోనస్‌లు పంపిణీ



తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల పాల కేంద్రంవద్ద పాడిరైతులకు సోమవారం విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో బోనస్‌లు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా సుమారు 400 మంది పాడిరైతులకు 8లక్షల40వేల రూపాయల బోనస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా యూనిట్ మేనేజర్ ఎన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి జోన్‌లోని 90 గ్రామాలకు 3కోట్ల20లక్షల రూపాయలను బోనస్‌లుగా పంపిణీ చేస్తున్నామన్నారు. సభ్యత్వ కార్డులున్నవారికి దాణా బేసిన్‌లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్ చదరం మహాలక్ష్మినాయుడు, గొర్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గొర్లి మోదునాయుడు, పాలసంఘం అధ్యక్షుడు బొడ్డేడ రమణబాబు, సూపర్‌వైజర్ ముత్యాలనాయుడు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఉచిత కంటి వైద్య శిబిరం

సబ్బవరం, న్యూస్‌లీడర్: మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం విద్యార్థులకు ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల నుంచి పలువురు వైద్యులు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. కేజీబీవీ పీవో పి.శివరామప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పాఠశాలలో గల సుమారు 200 మంది బాలికలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ రంజిత మాట్లాడుతూ కేజీబీవీ పీవో శివరామ ప్రసాద్ కోరిక మేరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో సంధ్య, అప్తాలమిక్ అప్పలరాజు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

విద్యార్థుల అ'పూర్వ' కలయిక



ఒకేచోట కలుసుకున్న పూర్వపు విద్యార్థులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి మున్సిపల్ పెద్ద హైస్కూల్ 1978-79 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు బయ్యవరం ప్రమీలా రాణితోటలో కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితులంతా కలుసుకొని ఒకరి క్షేమం ఒకరు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు ఆట పాటలతో గడిపారు. ఆ బ్యాచ్‌కు చెందిన 13 మంది మాజీ సైనిక ఉద్యోగులకు స్నేహితులంతా ఘనంగా సత్కరించారు. పూర్వపు విద్యార్థుల్లో శివసత్యనారాయణ మృతి చెందడంతో అతని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వినకోట రాజా సతీష్, వెంపరాల శర్మ, మల్లికార్జునరావు, రవి, సీతారాం, సన్యాసిరావు, నాగేశ్వరరావు, ప్రభాకర్, గంగాధర్, తాకాశి కృష్ణ, మళ్ల జగదీష్, శ్రీనివాస హెూటల్ యజమాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంచదార ఫ్యాక్టరీని ప్రవేటికరిస్తే ఊరుకోం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
మండలంలో వెంకుపాలెంలో జరిగిన జన్మభూమి సభలో తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీని విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావుకు అప్పగించాలని తీర్మానం చేసేందుకు టీడీపీ నాయకుడు కొణతాల శ్రీనివా సరావు ప్రయత్నించగా గ్రామ రైతులు ఆ నిర్ణయానికి అడ్డు తగిలారు. ఈ కర్మాగారం రైతుల ఆస్తి అని రైతులు త్యాగాలతో నిర్మించుకు కర్మాగారమని దీనిని ప్రైవేటీ కరణచేస్తే చూస్తూ ఊరుకొనేదిలేదని రైతులు హెచ్చరించారు. ప్రభుత్వమే ఫ్యాక్టరీని ఆధునీకరించాలి తప్ప ప్రైవేటీకరణచేసే కుటిల ప్రయత్నాలు విరమించుకోవా లని రైతులంతా మండిపడ్డారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణ గ్రామ రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాపేటి నాగేశ్వరరావు, ఆడారి అప్పారావు, ఆడారి గోవింద, ఆడారి సూరిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావన అలవరుచుకోవాలి



ప్రసంశాపత్రం అందిస్తున్న దృశ్యం

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్:
ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావంతో మెలుగుతూ సేవా కార్యక్రమాలుచేస్తూ తమ జీవితాలను సార్థకం చేసుకోవాలని సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సత్యసాయి సేవా సమితివారు నిర్వహించిన భజన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో మానసిక ఒత్తిళ్లకు లోనవుతూ జీవితాన్ని కొనసాగిస్తున్నామని, దీనికి భగవాన్నామ స్మరణే దివ్య ఔషదమని దీనిద్వారా దైనందిక జీవితంలో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. భగవంతునియందు విశ్వాసం పెంచుకొంటే అదే మన ఒత్తిడి తగ్గిస్తుందని, భగవంతుడే అన్నివిషయాలు చూసుకుంటాడని చెప్పారు. సేవా కార్యక్రమాలు చేయడంవల్ల దైవకృపకు పాత్రులవుతామని, దీనివల్ల నిశ్వార్థ, నిరాంబరాలకు దూరంగా ఉండవచ్చన్నారు. మానవుని జీవితంలో ప్రేమ అనేది అత్యంత శక్తివంతమైనదని, దీనిని గుర్తించి అందరూ మసులుకోవాలన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ భజనలు, నగర సంకీర్తనలు, సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. అనంతరం సత్యసాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవలందిస్తున్న జాతీయస్థాయిలో గుర్తింపుపొందిన డాక్టర్ శేషుకుమార్, డాక్టర్ బసవేశ్వరరావు, డాక్టర్ మూర్తి, డాక్టర్‌రామమూర్తి, పుట్టపర్తి సత్యసాయి సంస్థాన్ తరపున ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సమితి ఛైర్మన్ గుంపెన రమేష్‌గుప్త, కన్వీనర్ కోట్ని చిన్న, అధిక సంఖ్యలో సాయి భక్తులు పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
స్వామి వివేకానంద స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని యువత మేలుకో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక ధ్యక్షుడు జాజుల రమేష్ అన్నారు. శ్రీ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రవి ఒకేషనల్ కళాశాల విద్యార్థుల సమక్షంలో రెండవ రోజు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం సామాజిక వికలాంగుల హక్కులకోసం నిరంతరం శ్రమిస్తూ ఎంతోమందికి తమవంతు సహాయ సహకారం అందిస్తున్న వీరూయాదవ్, బుగిడి నూకఅప్పారావులను ఘనంగా సత్కరించారు. సేవానిరతి కలిగినవారిని సత్కరించడం ఆనందంగా ఉందని జాజుల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులుగా ఎం.ఫణీంద్ర, ఎ.నాగేష్, శివ, నాని, రాజు, వై.చంద్రశేఖర్, జె.తులసి, పద్మ, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సేవా పరులను సత్కరిస్తున్న దృశ్యం

అక్రమ క్వారీపై చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
అనకాపల్లి మండలం సీతానగరం రెవెన్యూ సర్వేనంబరు 251లో గల అక్రమ క్వారీపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన రైతులు రాపేటి తాతారావు, లెక్కల నాయుడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మాన వెంకటేశ్వరరావు చినవెంగయ్య అను వ్యక్తి అనకాపల్లి మైన్స్ అండ్ జువాలజీ డిపార్టుమెంట్ నుంచి 7.5 హెక్టార్లు మరియు 7.5 హెక్టార్లు 2 పర్మిషన్లు మెటల్ క్వారీ మాన్యువల్‌గా కట్టుకొనుటకు మైన్స్ డిపార్టుమెంట్ ద్వారా అనుమతి పొందియున్నారని వెంకుపాలెంలో జరిగిన జన్మభూమి సభలో ఆ గ్రామానికి చెందిన రైతులు రాపేటి తాతారావు, లెక్కల నాయుడు వినతిపత్రం అందజేశారు. కానీ సదరు యజమాని భారీ మిషనరీతో కరెంట్ బ్లాస్టింగ్‌లు చేయుచూ వెంకుపాలెం పంచాయితీ అచ్చియ్యపేట ఇళ్లు బీటలుదేరి మరియు బ్లాస్టింగ్‌వల్ల వచ్చే దుమ్మి ధూళివల్ల పంట భూములు పూర్తిగా పాడైపోతున్నాయన్నారు. దీనిపై తగు చర్యలు కొరకు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా సూపరింటెండెంట్‌కు గత ఏడాది 9వ నెల 6వ తేదీన పిటీషన్‌కూడా దాఖలు చేయడం జరిగిందన్నారు. వీరిరువురు దర్యాప్తు జరిపి రిపోర్టు పంపమని ఆదేశాలుకూడా ఇచ్చియున్నారన్నారు. తగు చర్యల నిమిత్తం అనకాపల్లి డీఎస్పీ, రూరల్ సీఐ దర్యాప్తు చేయమని ఆదేశాలు జారీచేయడా మా వద్ద నుంచి గత ఏడాది 10వ నెలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పూర్తిగా దర్యాప్తుచేసి రిపోర్టు పంపారు. కానీ ఇప్పటి వరకు వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఎప్పటివలె బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని తెలిపారు. సదరు యజమానివారికి విశాఖ జిల్లా కలెక్టర్ వెంగమాంబ యజమాని స్టోన్ క్రషర్ యజమానిపై సానుభూతి చూపుతున్నారని వీరు తెలిపారు. సదరు క్వారీ వల్ల మొండిపాలెం గ్రామంలో 25 కుటుంబాలు కిడ్నీవ్యాధి బారిన పడిఉన్నారన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని రోడ్డు నిర్మాణంకూడా క్వారీ యజమాని చేపట్టారని తక్షణమే క్వారీ పనులను నిలుపుదలచేసి చుట్టుపక్కల ఉన్న రైతులకు న్యాయం చేయాలని రాపేటి తాతారావు, లెక్కల నాయుడులు డిమాండ్ చేశారు. జన్మభూమిలో వినతిపత్రం అందజేశారు.

వీవీ రమణ సుగర్స్‌ను ప్రభుత్వమే ఆధునీకరించాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే నిధులు మంజూరుచేసి ఆధునీకరించాలని అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు వైఎస్ భద్రం, కనిశెట్టి సురేష్‌బాబులు డిమాండ్ చేశారు. స్థానిక కె.గోవిందరావు భవనంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీని విశాఖ డెయిరీకి అప్పగించాలని టీడీపీ నాయకులు కుట్రపన్నుతున్నారన్నారు. దీనిని విశాఖ డెయిరీకి అప్పగిస్తే కంపెనీ సహకార రంగం నుంచి కంపెనీ చట్టంలోనే మార్చేసే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా వెంకుపాలెంలో జరిగిన జన్మభూమిలో ఎంపీపీ భర్త కొణతాల శ్రీనివాసరావు ఫ్యాక్టరీని విశాఖ డెయిరీకి అప్పగించాలని తీర్మానం చేయాలని కోరడంతో రైతులంతా తిరగబడి వారి అభిప్రాయం బహిరంగంగా తెలియజేశారని గుర్తు చేశారు. ఇప్పటికైన ఇటువంటి ప్రయత్నాలు విరమించుకొని ఫ్యాక్టరీ ఆధునీకరించి గానుగాట ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాన దొరబాబు, సూదికొండ మాణిక్యాలరావు, మళ్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష పార్టీల నాయకులు


వాకర్స్‌క్లబ్ నూతన పాలకవర్గం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్:
అనకాపల్లి వాకర్స్ క్లబ్ నూతన పాలవర్గం స్థానిక వివేకానంద చారిటబుల్ ట్రస్టు హాలులో ప్రమాణం చేశారు. అధ్యక్షునిగా యల్లపు సాంబశివరావు(శివ), కార్యదర్శిగా దొడ్డి రమేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.గోపాలరావు, ఆళ్ల శ్రీనివాసరావు, కోశాధికారిగా కుందల రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఎస్.కూర్మారావు, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.సత్యనాథం మాట్లాడుతూ నడక అనేది మనిషి జీవితంలో ఒక భాగం అవ్వాలని దీనివల్ల ఎన్నో లాభాలుంటాయన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ కొణతాల జగన్నాథరావునాయుడు(జగన్)మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ శారీరక శ్రమతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ వ్యాయామం, యోగా వంటివి ప్రతీరోజూ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.విష్ణుమూర్తి, నల్లల దేముళ్లు, డాక్టర్ డీడీ నాయుడు, కేవీ గౌరీపతి, బోయిన నాగేశ్వరరావు, బుద్ద శ్రీను, చెక్కా అప్పారావు, శరగడం నూకరాజు, శీలం ఇషాక్, విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.


రోడ్ల మరమ్మతులకు నిధుల మంజూరు



రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
ఘాట్‌రోడ్డు జంక్షన్ నుంచి కింతలికి వెళ్లే రహదారి పూర్తిగా శిథిలం కావడంతో బస్సులలో వెళ్లే ప్రయాణికులు, వాహనదార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఎట్టకేలకు రోడ్డు మరమ్మతులకు అధికారులు రూ.18లక్షల నిధులు మంజూరు చేశారు. సోమవారం ఉదయం నుంచి పనులు ప్రారంభమయ్యాయి. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి జేఈ ఎం.ప్రసాద్ మాట్లాడుతూ ఘాట్‌రోడ్డు జంక్షన్ నుంచి ఆరు కిలోమీటర్లు రోడ్డుకి మరమ్మతులు చేయడానికి ఈ నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఘాట్ జంక్షన్ నుంచి వమ్మలి చెరకు కాటా వరకు రోడ్డు మరమ్మతులు జరుగుతాయన్నారు. పనులు త్వరగా పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లగా శిథిలమైన రోడ్లకు మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసిన అధికారులకు ఘాట్‌రోడ్డు జంక్షన్, కింతలి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఊపందుకున్న నాయుళ్ల వీధి విస్తరణ పనులు



డ్రైనేజీ పనులకు కొలతలు కొలుస్తున్న ఏసీపీ అమ్మాజీరావు, ఈఈ ఉదయ్‌కుమార్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో నాయుళ్లవీధి విస్తరణ పనుల్లో భాగంగా కాలువ నిర్మాణపనులకు ఇంజినీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ రహదారిని 60 అడుగులకు విస్తరించడం జరుగుతుందని ఈఈ ఉదయ్‌కుమార్, ఏసీపీ అమ్మాజీరావులు తెలిపారు. ఇరువైపుల 5 అడుగుల చొప్పున రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ఒక్కొక్కవైపు అడుగున్నర గోడలు 2 నిర్మించి మధ్యలో రెండు అడుగులు ఉండేలా కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో ఈ రహదారిలో 10 అడుగుల కాలువలు, 50 అడుగులు రహదారి రానున్నాదని ఈఈ ఉదయ్‌కుమార్, ఏసీపీ అమ్మాజీరావులు తెలిపారు. స్టేషన్ రోడ్డు పనులు విస్తరణకు సంబంధించి 2 రోజులు ప్రైవేటు కన్సల్టెన్సీవారు ఇచ్చిన మ్యాప్‌ను అనుసరించి కొలతలు కొలిచామని వీటిలో చిన్న చిన్న లోపాలున్నాయని దీనిపై సోమవారం ఆ ఏజెన్సీవారితో సంప్రదించి ఫైనల్ మ్యాప్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు. స్టేషన్‌రోడ్డు విస్తరణకు సంబంధించి ఈ నెలాఖరుకు టీడీఆర్‌లు, స్ట్రెచ్చర్ నష్ట పరిహారం, ఉడా అనుమతులు తీసుకొని నెలాఖరుకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రయత్నం చేస్తామని ఏసీపీ అమ్మాజీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వరరావు, టీపీఎస్ వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.